మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

ముదిరాజ్‌లకు కౌశిక్‌రెడ్డి క్షమాపణలు చెప్పాలి

మండల ముదిరాజ్ సంఘం డిమాండ్

పాపన్నపేట, జూన్ 24, ప్రభాతవార్త: ముదిరాజ్‌లు అవమాన పడేలా భూతు మాటలతో దూషించిన పాడే కౌశిక్‌రెడ్డి వెంటనే ముదిరాజ్‌కు బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని మండల ముదిరాజ్ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ముశెట్టి కిష్టయ్య స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ ముదిరాజ్‌లపై నోరు పారేసుకున్న కౌశిక్‌రెడ్డి ముదిరాజ్ కులస్థులకు క్షమాపణలు చెప్పాలని, లేని ఎడల తెలంగాణలో కౌశిక్‌రెడ్డి తిరిగే పరిస్థితుల లేకుండా చేస్తామని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో ముదిరాజ్‌లు ఉన్నారని, బేషరుతగా క్షమాపణలు చెప్పకుంటే హుజురాబాద్‌కు చేరుకుని తరమితరిమి కొడతామని ముశెట్టి కిష్టయ్య హెచ్చరించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల ఉపాధ్యక్షులు బి సత్యనారాయణ, కార్యదర్శి కోరబోయిన నర్సింలు, బోయిని సాయిలు, నిరుజ సత్యం, పోలీసు ఆశయ్య, చంద్రయ్య, రమణ, ఎస్ దుర్గయ్య, వెంకటరమణ, గణేష్, మాణెయ్య, దశరథ్, మల్లేశం, పాయిలు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన బంధు వెంటనే అమలు చేయాలి

బిజెపి గిరిజన మోర్చ జిల్లా అధ్యక్షులు మోహన్‌నాయక్

మాట్లాడుతున్న మోహన్‌నాయక్

అక్కన్నపేట,జూన్24,ప్రభాతవార్త: బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన బంధును వెంటనే అమలు చేయాలని బిజెపి ఎస్టి మోర్చ జిల్లా అధ్యక్షులు నునావత్ మోహన్ నాయక్ డిమాం డ్ చేశారు.శనివారం రోజున మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పటి వరకు గతంలో ఇచ్చిన హామీలే అమలు చేయ కుండా నూతన పథకాల పేరుతో రాష్ట్ర ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని మండి పడ్డారు. ప్రభుత్వం ఇప్ప టికైనా స్పందించి వెంటనే గిరిజన బంధును అమలు చేయాలని లేనిపక్షంలో తమ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. నాయకులు బానోత అనిల్, రైనానాయక్, వీరానాయక్, గణేష్‌నాయక్,తిరుపతినాయక్,నురేష్‌తో పాటు పాల్గొన్నారు.

చెరువు తూములను పరిశీలిస్తున్న ఇరిగేషన్ శాఖ డిప్యూటీ ఈఈ రాజేందర్

చెరువు తూముల పరిశీలన

వెల్దుర్తి, జూన్24 ప్రభావార్త: వెల్దుర్తి గ్రామ పంచాయితీ పరిధిలోని దేవతల చెరువు, కుడి చెరువుల తూముల నుండి వృధాగా నీరు వెళ్లడంతో వాటిని మరమ్మత్తులు చేయాలని ప్రజలు కోరుతున్నారు. దీంతో శనివారం నీటి పారుదల శాఖ ఈఈ రాజేందర్, ఏఈ కవిత లు తూములను పరిశీలించారు. కుడి చెరువు తూముకు వెంటనే మరమ్మత్తులు చేపడతామని వారు తెలిపారు. దేవతల చెరువు తూము ఇరుకుగా ఉండటం, నీరు ఎక్కువగా ఉండటం వల్ల ప్రస్తు తం మరమ్మత్తులు చేపట్టడం ఇబ్బందికరంగా ఉంటుందని డిప్యూటీ ఈఈ రాజేందర్ తెలిపారు. ఎలాగైనా మరమ్మత్తుల చేపడతామని ఆయన తెలిపారు.

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు దోహదం : డీఎస్పీ

సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న డీఎస్పీ సైదులు

పెద్దశంకరంపేట, జూన్24 ప్రభాతవార్త: నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు దోహదపడతాయని మెదక్ డీఎస్పీ సైదులు అన్నా రు. శనివారం పెద్దశంకరంపేటలో వ్యాపారి బాయికాడి నర్సింలు తన దుకాణంతో పాటు ఇంటిలో సీసీ కమెరాలను ఏర్పాటు చేయ గా డీఎస్పీ సైదులు వాటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు స్వంతంగా సీసీ కెమెరాలను ఏర్పా టు చేసుకోవడం వల్ల నేరాలు తగ్గుతాయన్నారు. గతంలో నర్సిం లు దుకాణంలో దొంగతనం జరగగా అతడు స్వంతంగా 10 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకున్నాడు. దీంతో డీఎస్పీ అతడిని అభినందించారు. ప్రజలు స్వచ్ఛందంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల నేరాలు తగ్గడంతో పాటు దొంగతనాలు జరగకుం డా ఉండే అవకాశం ఉంటుందన్నారు. ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమన్నారు. ప్రజలు దుకాణాలు, ఇళ్ల ముందు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల దొంగతనాలు తగ్గుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మురళీపంతులు, ఎస్ఐ బాల రాజు తదితరులు ఉన్నారు.

సెల్‌ఫోన్ పోయిందని పోలీస్‌స్టేషన్‌కు వెళ్తే

తిట్టారు..కొట్టారు

మనస్థాపానికి గురై ఆత్మహత్యాయత్నం

సిద్దిపేట రూరల్, జూన్ 24, ప్రభాతవార్త : సెల్‌ఫోన్ పోయిందని శ్రీ టౌన్ పోలీసు స్టేషన్‌లో బాధితుడు ఫిర్యాదు చేయగా నీ ఫోన్ మరో పోలీసు స్టేషన్‌లో దొరికిందని సమాచారం ఇవ్వడంతో అక్క డి వెళ్లి ఫోన్ దొరికందా అని అడిగితే పోలీసులు బూతు మాటలు తిట్టడంతో పాటు తనను కొట్టారని మనస్థాపానికి గురైన ఆటో డ్రైవర్ ఒంటిపై డీజిల్ పోసుకొని ఆత్మహత్యాయత్నంకు ప్రయత్నిం చిన సంఘటన సిద్దిపేటలో అలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధి తుడు సి.హెచ్. నరేష్ సెల్ఫి వీడియోలో తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మద్దూరు మండలం జాలిపల్లికి చెందిన నరేష్ ఆటోనడు పు కుంటూ జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో తన సెల్‌ఫోన్ పోయిందని శ్రీ టౌన్‌లో ఫిర్యాదు చేయగా మరో పోలీసు స్టేషన్‌లో నీ సెల్‌ఫోన్ దొరికిందని సమాచారం ఇవ్వడంతో బాధి తుడు అ పోలీసు స్టేషన్‌కు వెళ్లాడు. అ పోలీసు స్టేషన్‌లో తనను తిట్టడంతో పాటు కొట్టారని బాధితుడు సెల్ఫి వీడియోలో పేర్కొ న్నారు. ఈ విషయమై సీపీ కార్యాలయంలో సైతం ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సెల్‌ఫోన్ పోయిందని ఫిర్యాదు చేసిన పట్టిం చుకోకుండా తనను తిట్టడంతో పాటు కొట్టడంతో మనస్థాపానికి గురై సిద్దిపేట పట్టణంలోని మోడల్ బస్టాండు సమీపంలో ఒం టిపై డీజిల్ పోసుకొని అత్మహత్యా యత్నంకు ప్రయత్నించినట్లు సెల్ఫి వీడియోలో పేర్కొన్నారు. ఈ విషయమై సదరు పోలీసు స్టేషన్ అధికారులను ప్రశ్నించగా ఓ అధికారి తమ పోలీసు స్టేషన్ లో ఫోన్ పోయినట్లు బాధితుడు ఎలాంటి ఫిర్యాదు చేయలేదని తెలిపారు. మరో పోలీసు అధికారి తమ స్టేషన్‌లో అతన్ని తిట్టడం గానీ కొట్టడం గానీ చేయలేదని మా స్టేషన్‌లో అలాంటివి జరగవని స్పష్టం చేశారు. అవసరమైతే సీసీ పుటేజీలు ఉన్నాయి చూసుకోవచ్చునని తెలిపారు.

కొండపోచమ్మ భూనిర్వాసితుల త్యాగం వెలకట్టలేనిది

-ఏఎంసి చైర్మన్ జహంగీర్, డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి

లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేస్తున్న దృశ్యం

ములుగు, జూన్ 24 (ప్రభాతవార్త): కొండపోచమ్మ సాగర్ నిర్మా ణానికి భూములను, ఇండ్లను త్యాగంచేసి ప్రాజెక్టు నిర్మాణంలో ముఖ్య పాత్ర పోషించి సిఎం కలను నెరవేర్చిన భూనిర్వాసితుల త్యాగం వెలకట్టలేనిదని, సిఎం కెసిఆర్ వారికి ఇచ్చిన హామీల ప్రకా రం ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారని వంటిమామిడి మార్కెట్ కమి టీ చైర్మన్ జహంగీర్, డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డిలు పేర్కొ న్నారు. మండల పరిధిలోని మామిడ్యాల, బహిలంపూర్, తానెదా ర్‌పల్లి, తాండ గ్రామాల ప్రజలకు ప్రభుత్వం 250 గజాల స్థలంలో ఇల్లు నిర్మాణం చేపట్టగా వారికి రిజిస్ట్రేషన్ రుసు ము లేకుండా ఉచి తంగా రిజిస్ట్రేషన్ చేయించారు. శనివారం ములుగు తహసీల్దార్ కార్యాలయంలో లబ్ధిదారులకు ఏఎంసి చైర్మన్ జహంగీర్, డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, తహసీల్దార్ ప్రవీణ్‌రెడ్డిలు రిజిస్ట్రేషన్ దస్తావేజులను అందజేశారు. బిఆర్ఎస్ రాష్ట్ర మైనార్టీ నాయకుడు జుబేర్‌పాషా, వైస్ ఎంపిపి దేవేందర్‌రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ కోడూరు భూపాల్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు లింగారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు అర్జున్‌గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఐలయ్యాదవ్, సత్తయ్యచారి, మధుసూ దన్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, ఆరె సత్తయ్య పాల్గొన్నారు.

దేశ భవిష్యత్ యువతపైనే ఆధారపడి ఉంది

ప్రపంచంలో ఏ దేశానికి లేని యువ సంపద మన దేశానికే ఉంది: ఎమ్మెల్యే రఘునందన్‌రావు

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : దేశ భవిష్యత్ యువ తపైనే ఆధారపడి ఉందని..ప్రపంచంలో ఏ దేశానికి లేని యువ సంపద మన దేశానికే ఉందని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని వింపచి అడిటోరియంలో శనివారం నెహ్రూ యువజన కేంద్రంలో అధ్వర్యంలో అజాద్‌కి అమృత్ కాల్ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అయన పాల్గొని మాట్లాడారు. దేశ జనాభాలో 65 శాతం యువత ఉన్న దేశం భారత దేశమన్నారు. దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ప్రధాని మోడీ కృత నిశ్చయంతో పని చేస్తున్నారని తెలిపారు. మోడీ 9 యేండ్ల పాలనలో ప్రపంచంలో ఏ దేశానికి వెళ్లిన భారతీయుడు అని గర్వంగా చెప్పుకునేలా చేశారని పేర్కొన్నారు. భారత దేశ కీర్తి ప్రతిష్టలను ప్రదాని మోడీ ప్రపంచానికి చాటి చెబు తున్నారని తెలిపారు. కరోనా సమయంలో ప్రపంచానికి వ్యాక్సిన్ అందించిన ఘనత భారత దేశానికే దక్కిందన్నా రు. ప్రస్తుత 75 వసంతాల నుంచి వచ్చే 25 యేండ్లలోపు దేశాన్ని అన్ని రంగాలలో మొదటి స్థానంలో నిలపడానికి మోడీ కృషి చేస్తున్నారని తెలిపారు. ఏ రంగాన్ని తీసు కున్న దేశం మొదటి స్థానంలో ఉందన్నారు. ప్రపంచానికి మార్గదర్శనం చేస్తుందన్న స్థాయికి భారత దేశం ఎదిగిం దన్నారు. అర్థిక రంగంలో ప్రపంచ దేశాల్లో 5వ స్థానికి దేశం చేరుకుందున్నారు. సమాజం మారలంటే ఉపాధ్యా యులపైనే అధారపడి ఉంటుందన్నారు. విద్యార్థులను తరగతి గదులకు పరిమితం చేయకుండా అన్ని రంగాల్లో రాణించేలా తీర్చిదిద్దాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ప్రతి ఒక్కరూ సద్విని యోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు సైతం తమ పిల్లలను ఉత్తరప్రదేశ్‌లాగా ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలన్నారు. ఏ రంగంలో విద్యార్థులకు ఇష్టం ఉంటుందో అ రంగంలోనే ప్రోత్సహిం చాలన్నారు. మహిళలు చైతన్యం అయితేనే కుటుంబం చైత న్యం అవుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల్లో దాగి ఉన్న యువత ప్రతిభను వెలికి తీయడానికి నెహ్రూ యువజన కేంద్రం కృషి చేయాలన్నారు. యువత క్రీడ సూ ్ఫర్తిని చాటాలన్నారు. ప్రతి ఒక్కరు యోగాను జీవితం లో భాగస్వామ్యం చేసుకోవాలన్నారు. జిల్లా శిక్షణ కలెక్టర్ ఫయాజ్ అహ్మద్, ఉమ్మడి జిల్లా ఎన్‌వైకే కో-అర్డినేటర్ రంజిత్‌రెడ్డి, జిల్లా క్రీడాశాఖ అధికారి నాగేందర్ తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా పలు రంగాలలో పోటీలు నిర్వహించారు. అనంతరం వివిధశాఖల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. విద్యార్థులు ప్రద ర్శించిన పలు ప్రదర్శనలు చూపరులను అకట్టుకున్నాయి. కార్యక్రమంలో నెహ్రూయువజన కేంద్రం అధికారి కిరణ్, బాస్కెట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి విభీషణ్‌రెడ్డి, భాస్కర్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో ప్రజలతో మాట్లాడుతున్న దృశ్యం

మారుమూల గ్రామాలను అభివృద్ధి చేసింది కాంగ్రెస్ పార్టీయే

మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్‌రెడ్డి

కొహెడ, జూన్ 24, ప్రభాతవార్త : రాష్ట్రంలోని మారుమూల గ్రామాలను అభివృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని హుస్నా బాద్ మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్‌రెడ్డి అన్నారు. పల్లె పల్లెకు ప్రవీణ్ అన్న..గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యాక్రమంలో భాగంగా అయన శనివారం మండల పరిధిలోని బత్తులవానిపల్లె, లక్ష్మీపూ ర్ గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌రెడ్డి మాటా డుతూ బిఆర్ఎస్ సర్కార్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటీ వరకు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిని పూర్తిగా విస్మరిస్తుం దన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నంత కాలం తాను ఎమ్మె ల్యేగా గ్రామాలను అభివృద్ధి చేశానని తెలిపారు. తెలం గాణలో సిఎం కెసిఆర్ కుటుంబం మాత్రమే అభివృద్ధి చెందింద న్నారు. నియోజకవర్గంలో ఎక్కడ కూడా పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించిన దఖాలలు లేవన్నారు. పేద వారికి సం క్షేమ ఫలాలు, అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికా రంలోకి వస్తేనే సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు లింగమూర్తి, శంకర్, ధర్మయ్య, సుధాకర్, కుమార్, రాజయ్య, శంకర్, తిరుపతిరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, వెంకటస్వామి, కిషన్, శ్రీనివాస్‌రెడ్డి, ప్రవీణ్, రామచంద్రం, శ్రీనివాస్‌రెడ్డి, శివా రెడ్డి, సనత్‌రెడ్డి, రంజిత్,అంజి, కారి ్తక్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శం

నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



ధూప దీప నైవేధ్యంలో ఎంపికైన వారికి ధృవపత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

పెద్దశంకరంపేట, జూన్24 ప్రభాతవార్త: దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తుందని, ఈ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో అర్హులైన 46 మందికి కళ్యాణలక్ష్మి చెక్కులను, మధ్యా హ్న భోజన కార్మికులకు మంజూరైన చెక్కులతో పాటు ధూప దీప నైవేధ్యంలో ఎంపికైన వారికి ధృవపత్రాలను ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీ తంగా సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ అంద జేస్తున్నా మన్నారు. ఆడపిల్ల వివాహానికి ప్రభుత్వం కళ్యా ణలక్ష్మి పథకం, న్యూట్రిషన్ కిట్, కేసీఆర్ కి ట్, ఆరోగ్య లక్ష్మి, రైతుబంధు, రైతుభీమా, ఇంటింటికీ త్రాగునీరు, నిరంతర విద్యుత్ లాంటి అనేక సంక్షేమ పథకాలను అమ లు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దక్కుతుం దన్నారు. అదేవిధంగా మహిళలకు 50 శాతం చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించడంతో పాటు నామినేటెడ్ పదవులు, ఆడపిల్లలకు 50 శాతం గురుకుల పాఠశాలలు బీఆర్ఎస్ ప్రభుత్వం కల్పించిందన్నారు.

నారాయణఖేడ్‌లో మాతా శిశు సంరక్షణ కేంద్రం ఏర్పా టుతో ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు జరుగుతు న్నాయని వివరించారు. అభివృద్ధిని చూసి ఓర్వలేకనే కాం గ్రెస్ నాయకులు అసత్య ప్రచారం చేస్తున్నారని, వారి మాటలు ప్రజలు నమ్మవద్ద న్నారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి బీఆర్ఎస్ పార్టీని ఆశీర్వ దించాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, జెడ్పీటీసీ విజ యరామరాజు, సర్పంచి సత్యనారాయణ, మండల బీఆర్ఎ స్ పార్టీ అధ్యక్షులు మురళీ పంతులు, వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్, తహశీల్దార్ చరణ్‌సింగ్, ఎంపీటీసీలు వీణ సుభాష్ గౌడ్, స్వప్న రాజేశ్వర్, దత్తు, సర్పంచుల ఫోరం అధ్యక్ష లు కుంట్ల రాములు, నాయకులు వేణుగోపా ల్‌గౌడ్, పున్న య్య, శంకర్‌గౌడ్, రవీందర్, మల్లేశం, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

ప్రభుత్వం ముదిరాజులకు, గంగపుత్రులకు పెద్దపీట

-రాష్ట్ర ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

వర్గల్, జూన్ 24 (ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్రంలో ముగిరా జులకు, గంగపుత్రులకు రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కెసిఆర్ పెద్దపీట వేశారని, దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో సంవత్సరానికి రూ.500 కోట్ల ఖర్చుతో ప్రాజెక్టులలో, చెరువుల్లో, చెక్‌డ్యామ్‌లలో, కుంటల్లో ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేస్తున్నట్లు రాష్ట్ర ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం వర్గల్ మండల పరిధిలోని నెంటూర్ గ్రామంలో ముదిరాజులు, గంగపుత్రులకు చేపలు పట్టడంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రతా ప్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజులకు, గంగపుత్రులకు అందిస్తున్న ప్రోత్సా హకాల గురించి వివరించారు. గజ్వేల్ నియోజకవర్గంలో గతం లో 17 సొసైటీలు మాత్రమే ఉండేవని, తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం ఏర్పడిన తర్వాత 57 పూర్తి చేసుకున్నామని రాబోయే రోజుల్లో 100 సొసైటీలను ఏర్పాటు చేస్తామ న్నారు. అలాగే నియోజకవర్గ పరిధిలో 3వేల మందికి సొసైటీల ద్వారా సభ్య త్వం ఇచ్చిన ఘనత సిఎం కెసిఆర్‌దే అన్నారు. సొసైటీలు ఏర్పా టు చేయడం ద్వారా ఒక్కో సొసైటీకి లక్షల ఆదాయం ఏర్పడిం దన్నారు. దీనిద్వారా ముదిరాజ్‌లు, గంగపుత్రులు ప్రతిరోజూ ఉపాధి పొందుతూ సంతోషంగా ఉన్నారన్నారు. ముదిరాజ్‌లు, గంగపుత్రు లకు రూ.5 లక్షల ప్రమాద బీమా కూడా సిఎం కెసిఆర్ ఏర్పాటు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫిషరీస్ ఏడి మల్లేశం, ఎంపిటిసి శ్యామల షాదుల్లాగౌడ్, జిల్లా ఫిషరీస్ డైరెక్టర్ సత్తయ్య, కిచ్చుగారి కనకరాజు, లింగ నాగరాజు, లింగ రాజు, లింగ ఆంజనేయులు, లింగ కిష్టయ్య, సత్తయ్య, స్వామి, నీరుడి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

మాదిగలకు 13 అసెంబ్లీ, రెండు పార్లమెంటు స్థానాలు కేటాయించాలి

టి.ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్

విలేకరులతో మాట్లాడుతున్న టి.ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్

సిద్దిపేట రూరల్, జూన్ 24, ప్రభాతవార్త : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు మాదిగలకు 13 అసెంబ్లీ , రెండు పార్లమెంటు స్థానాలు కేటాయించాలని టి.ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్ మాదిగ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం టి.ఎమ్మార్పీఎస్ డిమాండ్ల సాధనకై ముద్రించిన కరపత్రాన్ని అవిష్కరించి మాట్లాడారు. ఎస్సీల కోసం కేటాయించిన 18 అసెంబ్లీ స్థానాలు అత్యధిక జనాభా ఉన్న మాదిగలకు అధిక సీట్లు కేటాయించి రాజకీయ పార్టీలు తమ చిత్త శుద్దిని చాటుకోవాలన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం సిఎం కెసిఆర్ ప్రత్యేక చొరవ తీసుకొని కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలన్నారు. దళితులకు గృహ నిర్మాణం కోసం ప్రభుత్వం గృహ లక్ష్మి పథకం కింద అందించే రూ. 3 లక్షలను రూ.10 లక్షలకు పెంచాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో 5 వేల మంది దళితులకు అమలు చేయాలన్నారు. డప్పు, చెప్పు వృత్తిదారులకు తక్షణమే రెండు వేల పెన్షన్ అందించాలన్నారు. డిమాండ్ల సాధనకై జూన్ 30న ఛలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పెద్దయెత్తున మాదిగలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో నాయకులు కాశపాక రాజేందర్, భూమన్నగారి రాజేందర్, దేవులపల్లి రాజేందర్, గడ్డం వెంకటేష్, జంగపల్లి సాయిలు, తిరుపతి, నాగభూషణం, రవి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలి

కొమురవెల్లిలో ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దృశ్యం

కొమురవెల్లి, జూన్ 24, ప్రభాతవార్త :హుజురాబాద్‌లో టివి జర్నలిస్టు అజయ్ ముదిరాజ్‌ను అసభ్య పదజాలంతో దూ షించడంతో పాటు ముదిరాజ్ జాతిని అవమాన పరుస్తూ ముదిరాజ్ జాతిని అవహేళన చేసి దాడి చేసిన ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గొల్లపల్లి కిష్టయ్య డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం అధ్వర్యం లో ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ముదిరాజ్ జాతిపై అనుచిత వ్యాఖ్యాలు చేసిన కౌశిక్‌రెడ్డిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడంతో పాటు ఎమ్మెల్సీ పదవి నుంచి తొలిగించాల న్నారు. కౌశిక్‌రెడ్డి వెంటనే ముదిరాజ్ జాతికి క్షమాపణ చెప్పాలని లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా అందోళనలు ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో గొల్లపల్లి అంజనే యులు, చిక్కుడు కనకయ్య, మేడికుంట శ్రీనివాస్, గొల్లపల్లి నాగరాజు, సార్ల కనకయ్య, చిక్కుడు అంజయ్య, ముదిరాజ్ యువకులు పాల్గొన్నారు.

చేర్యాలలో..

ముదిరాజ్‌లను బూతు మాటలు తిడుతు అవమానకరంగా వ్యాఖ్యాలు చేసిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి ముక్కు నేలకు రాసి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ చేర్యాల ముదిరాజ్ సంఘం అధ్వర్యంలో అయన దిష్టిబొ మ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా చేర్యాట పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చింతల రవి మాట్లాడుతూ పాడి కౌశిక్‌రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని లేనియెడల తెలంగాణ ముదిరాజ్‌ల అధ్వర్యంలో ఇంటిని ముట్టడిస్తామన్నారు. సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావులు వెంటనే స్పందించి కౌశిక్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్దయెత్తున అందోళనలు చేస్తామన్నారు.

చిన్నకోడూరులో..

ముదిరాజ్‌లపై అనుచిత వ్యాఖ్యాలు చేసిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి తన వ్యాఖ్యాలను వెనక్కి తీసుకొని వెంటనే క్షమా పణ చెప్పాలని డిమాండ్ చేస్తూ చిన్నకోడూరు ముదిరాజ్‌లు శనివారం మండల కేంద్రంలో కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం గ్రామశాఖ అధ్యక్షులు చింతకింది ప్రభాకర్ ముదిరాజ్ మహా సభ మత స్యకారుల విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు జంగిటి శ్రీనివాస్‌లు మాట్లాడుతూ అహంకారంగా మాట్లాడిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలన్నారు. కౌశిక్‌రెడ్డిపై చర్యలు తీసుకొకుంటే అందో ళనలు మరింత ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ మత్స్యకారుల సంఘం మండల అధ్యక్షులు తుమ్మల శ్రీనివాస్, ముదిరాజ్ ఉత్సవ కమిటీ చైర్మన్ అంబ టి కనకయ్య, సంఘం నాయకులు కోరబోయిన శ్రీనివాస్, చెరుకు శ్రీకాంత్, కోరబోయిన సుధాకర్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ కోరమేన యాదగిరి, దొంతురబోయిన శ్రీని వాస్, కోరబోయిన అంజయ్య, కొత్త బాల్‌రాజు, కుందేళ్ల దశరథం, శరత్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

రామాయంపేటలో ముదిరాజ్‌ల రాస్తారోకో

రామాయంపేట, జూన్ 24, ప్రభాతవార్త ఃి బిఆర్ఎస్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి ముదిరాజులపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై ముదిరాజులు బగ్గమన్నారు. రామాయంపేట పట్టణంలో శనివారం నాడు ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు పుట్టి రా

రాజ్యాంగ ఫలాలు నేటికీ కూడా ఎస్సీ, ఎస్టీలకు అందడం లేదు

మాజీ తెలంగాణ మానవహక్కుల కమిషన్ పూర్వ చైర్మన్ జస్టిస్ జి.చంద్రయ్య

చిక్కడపల్లి, జూన్ 24 ప్రభాతవార్త: భారతరాజ్యాంగం కల్పించిన ఫలాలు నేటికీ కూడా ఎస్సీ,ఎస్టీలకు అందడం లేదని, ఇంకా ఈ వర్గాల పట్ల వివక్షత కొనసాగుతూనే ఉందని హైకోర్టు పూర్వ న్యాయమూర్తి, తెలంగాణ మానవహక్కుల కమిషన్ పూర్వ చైర్మన్ జస్టిస్ జి.చంద్రయ్య ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికీ షెడ్యూల్ కులాలు, తెగలు, వెనుకబడిన ప్రజలు సంతోషంగా లేరని అన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో బంధ్ సొసైటీ అధ్యక్షుడు పల్లెల వీరస్వామి అధ్యక్షతన 'బహుజనుల ఆత్మీయ సభ' జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన దక్షిణమధ్యరైల్వే పూర్వ చీఫ్ కమర్షియల్ మేనేజర్, విశ్రాంత ఐఆర్‌టిఎస్ అధికారి డాక్టర్ అప్పికట్ల భరత్‌భూషణ్ హాజరైన జస్టిస్ చంద్రయ్యను ఆత్మీయంగా సత్కరించి అభినందించారు. బడుగువర్గాలు జీవించే హక్కులు కోల్పోతున్నారని అన్నారు. పల్లెల వీరస్వామి మాట్లాడుతూ గత ప్రభుత్వాలు షెడ్యూల్ కులాలకు, తెగలకు వెనుకబడిన కులాలకు ఇచ్చిన అసైన్డ్ భూములను అభివృద్ధి పేరుతో లాక్కున్నారని, దళితులకు 3 ఎకరాల భూమి ఇస్తామని చెప్పిన ప్రస్తుత ప్రభుత్వం ఇవ్వకపోగా ఉన్న కొద్దిపాటి భూములను కూడా గుంజుకుని, జీవించే హక్కును కూడా కాలరాస్తున్నారని విమర్శించారు. ఎస్టీపీసీ పూర్వ డీజీఎం డాక్టర్ ఆరేపల్లి రాజేంద్ర, మానవహక్కుల వేదిక అధ్యక్షుడు అగ్గిపు, ప్రొఫెసర్ నతానియేలు, ప్రముఖ వైద్యులు డాక్టర్ రాజమౌళి, శ్యామ్‌లాల్, వనపాక నర్సింహా, గొల్లపల్లి దయానంద్, మాలమహానాడు ఐక్యవేదిక అధ్యక్షుడు అనంత్‌రామ్, బిఎసిపి నేత రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

వెన్నెలగడ్డలో కాంగ్రెస్ నాయకుల పాదయాత్ర

యెన్నా చెరువును పరిశీలిస్తున్న నర్సారెడ్డి భూపతిరెడ్డి

పేట్‌బషీరాబాద్, జూన్24 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధిలోని వెన్నెలగడ్డలో శనివారం టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సా రెడ్డి భూపతిరెడ్డి పాదయాత్ర నిర్వహించి ఇంటింటికి తిరుగుతూ స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భూపతిరెడ్డి మాట్లాడుతూ వెన్నెలగడ్డలోని యెన్నా చెరువును సందర్శించానని చెరువు మొత్తం డ్రైనేజీ నీటితో నిండిపోయి దుర్గంధం వెదజల్లుతోందని, ఈ దుర్వాసనతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. అంతేకాకుండా చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్క వల్ల దోమలు వృద్ధి చెంది సమీపంలోని ప్రజలు అనారోగ్యాల బారినపడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు యెన్నా చెరువు సుందరీకరణ పనులు చేపట్టి స్థానికుల సమస్యను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఏ-బ్లాక్ అధ్యక్షుడు బండి శ్రీనివాస్‌గౌడ్,కుత్బుల్లాపూర్ మండల మాజీ అధ్యక్షుడు బొంగునూరి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు సదానందం, సమీర్‌ఖాన్, రాధకృష్ణ, జంగారెడ్డి, యాదిరెడ్డి, నవీన్‌రెడ్డి, రహ్మతుల్లా, భరత్‌గౌడ్, పూర్ణవందర్, ధృవ, భాస్కర్, దుర్గాప్రసాద్, అరుణ్‌రెడ్డి, లక్ష్మణ్, సాయి, నవీన్, మల్లారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

తాను ఎమ్మెల్యేగా గెలిచాకే అంబర్‌పేటలో అభివృద్ధి

ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

నరేందర్‌నగర్‌లో మంచినీటి పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, స్థానిక కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్

హైదరాబాద్,జూన్ 24 ప్రభాతవార్త : తాను ఎమ్మెల్యేగా గెలిచాకే అంబర్‌పేట నియోజకవర్గం అభివృద్ధి చెందిందని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. శనివారం అంబర్‌పేట డివిజన్, నరేందర్‌నగర్‌లో 6లక్షల వ్యయంతో నూతన మంచినీటి పైప్‌లైన్ పనులను స్థానిక కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక బస్తీలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా గెలిచాకనే అంబర్‌పేటను అన్ని విధాలుగా దశలవారిగా అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు.గతంలో ఇక్కడ గెలిచిన నేతలు అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని విమర్శించారు. బస్తీలు, కాలనీల్లో రోడ్లను అభివృద్ధి చేసేందుకు సమగ్ర ప్రణాళికతో ముందుకు పోతున్నామని చెప్పారు. కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ అంబర్‌పేట డివిజన్ పరిధిలోని ప్రతి బస్తీలతో ఈఈవసరమైన ప్రతి చోట నూతన డ్రైనేజీ లైన్లు, మంచినీటి పైప్‌లైన్లు ఏర్పాటు చేసి నూతన సిసి రోడ్డు వేయడం జరుగుతున్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎఇ యాదగిరిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు జాఫర్, స్వామి, సరోజనమ్మ, స్వాతి, జయమ్మ, శారత, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ దేశాలకు ఆదర్శంగా భారతదేశంను తీర్చిదిద్దిన ఘనత బీజేపీదే

బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే.లక్ష్మణ్

నేవీ, ఆర్మీ రిటైర్డ్ ఉద్యోగులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న లక్ష్మణ్

ధర్నాచౌక్, జూన్ 24, ప్రభాతవార్త: ప్రపంచ దేశాల ముందు మన దేశాన్ని ఆదర్శవంతంగా నిలబెట్టిన ఘనత బీజేపీకే దక్కుతుందని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కే.లక్ష్మణ్ స్పష్టం చేశారు. శనివారం కవాడిగూడడివిజన్ బీజేపీ ఆధ్వర్యంలో మేధావుల సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ నేవీ ఉద్యోగి కెప్టెన్ సుదీర్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు నేవీ ఉద్యోగులు, ఆర్మీ రిటైర్డ్ ఉద్యోగులు బీజేపీ పార్టీలో చేరారు. వీరిని బీజేపీ కండువాలతో ఆహ్వానించిన అనంతరం లక్ష్మణ్ మాట్లాడుతూ నేవీ, ఆర్మీ ఉద్యోగులుగా దేశానికి సేవ చేసిన వారు బీజేపీలో చేరటం శుభపరిణామమని కొనియాడారు. దేశ ప్రధానిగా మోడీ పాలన దేశానికే ఆదర్శంగా నిలిచిందని, మోదీ తీసుకువచ్చిన సంస్కరణలు భావితరాలకు దిక్సూచిగా నిలుస్తాయని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికలలో మూడోసారి బీజేపీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు మేధావులు అందరూ సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. తొమ్మిది సంవత్సరాల పాలనలో దేశ ప్రధాని మోదీ అనేక సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ప్రధాన సమస్యలను పరిష్కరించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కవాడిగూడ కార్పోరేటర్ రచనశ్రీ, రాంనగర్ కార్పోరేటర్ రవిచారి, బీజేపీ నాయకులు రమేష్‌రాం, వెంకటేష్, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మహేందర్‌బాబు, ఏ. ప్రభాకర్, కేశవరాజు, బీజేవైఎం నగర మాజీ అధ్యక్షులు ఏ.వినయ్‌కుమార్, ఓబీసీ మోర్చా నగర అధ్యక్షులు సలంద్రి శ్రీనివాస్ యాదవ్, జాయింట్ కన్వీనర్ నవీన్‌గౌడ్, నాయకులు వెంకటస్వామి, పరిమళకుమార్, శ్రీనివాస్‌ముదిరాజ్, పి.ఎన్.చారి, శివరాజ్, గంట శ్రీనివాస్ కుమార్‌గౌడ్, అనిల్, హరీష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గొప్ప పరిపాలనాధక్షులు, బహుభాషాకోవిదులు పైడి లక్ష్మయ్య

తమిళనాడు పూర్వ గవర్నర్ పిఎస్.రామ్మోహన్‌రావు



పురస్కారాలను ప్రదానం చేస్తున్న తమిళనాడు పూర్వ గవర్నర్ పిఎస్.రామ్మోహన్‌రావు, ఎం.కె.రాము, నరసింహప్ప

చిక్కడపల్లి, జూన్ 24 ప్రభాతవార్త: ప్రజాసేవకులుగా, పరిపాలనాదక్షులుగా, బహుభాషా కోవిదులు, సుప్రసిద్దులు పైడి లక్ష్మయ్య అని తమిళనాడు పూర్వ గవర్నర్ పిఎస్.రామ్మోహన్‌రావు అన్నారు. రసమయి సంస్థ, డాక్టర్ పైడి లక్ష్మయ్య ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో డాక్టర్ పైడి లక్ష్మయ్య, డాక్టర్ పిఎల్.సంజీవరెడ్డి స్మారక పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వాహక సంస్థ అధినేత, ప్రముఖ కవి డాక్టర్ ఎం.కె.రాము ఆధ్వర్యంలో శనివారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో జరిగింది. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌చాన్స్‌లర్ ఆచార్య కొలకలూరి ఇనాక్ అధ్యక్షతన జరిగిన ఈ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామ్మోహన్‌రావు హాజరై ఈ పురస్కారాలను దూరదర్శన్ విశ్రాంత అదనపు డైరెక్టర్ జనరల్ డాక్టర్ అనంత పద్మనాభరావు, కళారత్న, ప్రముఖ కవి డాక్టర్ బిక్కికృష్ణ, తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షుడు డాక్టర్ నాళేశ్వరం శంకరం, స్వర్ణభారతి ట్రస్ట్ అధినేత్రి దీపా వెంకట్‌లకు అందించి గౌరవించారు. పార్లమెంట్‌లో వివిధ విషయాలపై చర్చలలో పైడి లక్ష్మయ్య పాల్గొని నిర్మాణాత్మకమైన సూచనలు చేసి ఉత్తమ రాజకీయవేత్తగా పేరును సంపాదించారన్నారు. ప్రాత:స్మరణీయులు పైడి లక్ష్మయ్య, పిఎల్.సంజీవరెడ్డి అని అన్నారు. కార్యక్రమానికి వ్యాఖ్యాతిగా ఎపి కళారత్న అవార్డుగ్రహీత ఎంకెఆర్.ఆశాలత వ్యవహరించగా కార్యక్రమానికి ముందు సలాడి మృణాళిని శిష్యబృందంచే 'భాగీరథీ విలాసం' నృత్యరూపకం జరిగింది.

భారతీయ వసుధైక కుటుంబానికి నిదర్శనం ఆదర్శదంపతులు

రవీంద్రభారతి, జూన్ 24 ప్రభాతవార్త : భారతీయ సంస్కృతిలో వసుధైక కుటుంబానికి ఎంతో ప్రత్యేక ఉందని, అందుకు నిదర్శనే ఆదర్శదంపతులని, అలాంటి వారే డా. నడింపల్లి కృష్ణ, లక్ష్మి దంపతులని, ఆ ప్రముఖులను ఆదర్శదంపతులు, వంశీ గ్లోబల్ లెజండరీ అవార్డులతో సత్కరించుకోవడం ఎంతో భావ్యంగా ఉందని వక్తలన్నారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో వంశీ ఆర్ట్ థియేటర్స్, ఎం.ఆర్.సి గ్రూప్, వంశీకల్చరల్ అండ్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో ప్రముఖ సాహితీవేత్త డా. ఓలేటి పార్వతీశం సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రథమ దత్తావతారమైన శ్రీపాద శ్రీవల్లభులు పూజ్యశ్రీ గోపాలకృష్ణానంద స్వామీజీ దంపతులు గౌరవ అతిథులు డా. ఎం.ఆర్.చౌదరి, సరస్వతీ ఉపాసకుడు దైవజ్ఞశర్మ, కళాబ్రహ్మ శిరోమణి డా. వంశీరామరాజు, లయన్ లక్ష్మీప్రసాద్ తదితరులతో కలిసి జ్యోతిప్రకాశనంచేసి విదేశాల్లో భారతీయ సంస్కృతిని, సంప్రదాయాలను ఫరిడవిల్లింపజేస్తున్న ప్రముఖ మూర్తులు డా. నడింపల్లి కృష్ణ, నడింపల్లి లక్ష్మి దంపతులను ఘ సత్కరించి ఆదర్శదంపతుల పురస్కారం, వంశీ గ్లోబల్ లెజండరీ అవార్డు-2023లను ప్రదానంచేసి ఎంతగానో అభినందించారు.

పాఠశాలకు వాటర్ ఫిల్టర్, వంట సామాగ్రి పంపిణీ

వంట సామాగ్రిని అందజేస్తున్న డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్

నిజాంపేట్, జూన్24 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ప్రగతినగర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్ కె.ఆశలతకు ఎస్ఎంసీ ఆర్గనైజర్ సెక్రెటరీ సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో శనివారం డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్ యాదవ్ చేతుల మీదుగా వంట సామాగ్రి, వాటర్ ఫిల్టర్లను అందజేశారు. ఈ సందర్భంగా ధన్‌రాజ్ యాదవ్ పాఠశాలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు, ఇబ్బందులు కలిగినా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎంసీ ఆర్గనైజర్ సెక్రెటరీ సాంబశివారెడ్డి, దశరథ్, హరి, ఉపాధ్యాయులు ప్రసన్న భారతి, శ్రీనివాస్‌రెడ్డి, దినకర్, భద్రయ్య, చెన్నయ్య, శ్యామలమ్మ పాల్గొన్నారు.

చిత్రపురి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి

కౌన్సిలర్ వసంత్‌రావ్ చౌహాన్

మణికొండ చిత్రపురి కాలనీ మున్సిపల్ పార్కులో బోర్ వేయిస్తున్న కౌన్సిలర్ వసంత్‌రావ్ చౌహాన్

నార్సింగి, జూన్ 24 ప్రభాతవార్త : మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని చిత్రపురి కాలనీలో మౌళిక వసతుల కల్పనకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని కౌన్సిలర్ వసంత్‌రావ్ చౌహాన్ పేర్కొన్నారు. శనివారం చిత్రపురి కాలనీలోని పార్కులో మున్సిపల్ నిధులతో బోర్ వేయించారు. ఈ సందర్భంగా వసంత్‌రావ్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇక్కడి ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని చేతల్లో చేసి చూపిస్తున్నామన్నారు. ముఖ్యంగా మంచినీరు, భూగర్భ డ్రైనేజి, వీధి దీపాలు, అంతర్గత రోడ్లు, పార్కులు, స్మశాన వాటికలు వంటి అభివృద్ధి పనులు వేగంగా చేపడుతున్నామని వివరించారు. స్థానిక ప్రజల అభిప్రాయం మేరకు ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేయిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వల్లభ నేని హైమాంజలి అనిల్, కాలనీ వాసులు అంజిబాబు, లోహిత్ కుమార్, ప్రశాంత్‌రెడ్డి, మల్లిఖార్జున్‌రెడ్డి, భాస్కర్, రమణ మూర్తి, బాలాజి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై వర్షపు నీటిని తొలగించాలి

రోడ్డుపై నిల్వ ఉన్న వర్షపు నీరును పరిశీలిస్తున్న స్థానికులు

హైదరాబాద్, జూన్ 24 ప్రభాతవార్త: గోల్నాక డివిజన్‌లోని నెహ్రూనగర్‌లోగల కమేలా వద్దగల రోడ్డుపై వర్షపు నీరు నిల్వ ఉండటంతో వచ్చే పోయే వాహనందారులతోపాటు పాదచారులు పలు ఇబ్బందులకు గురవుతున్నారని డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ఈ మేరకు శనివారం ఆమె సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు.

కమ్యూనిటిహాల్ నిర్మాణం పనులకు శంఖుస్థాన

ఎస్.డి నగర్‌లో కమ్యూనిటిహాల్ నిర్మాణం పనులకు శంఖుస్థాన చేసిన ఎమ్మెల్యే టి.రాజాసింగ్,కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్

గోషామహల్, జూన్ 24ప్రభాతవార్త: ప్రజా సమస్యలను పరిష్కరించేందుకుగాను తన వంతు కృషి చేయడం జరుగుతుందని గోషామహల్ నియోజకవర్గం శాసన సభ్యులు టి.రాజాసింగ్ అన్నారు.శనివారం జాంబాగ్ డివిజన్ పరిధిలోని ఎస్‌డి నగర్ బస్తీలో నూతన కమ్యూనిటి హాల్ నిర్మాణం పనులకు స్థానిక కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్‌తో కలిసి శంఖు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అంచెలంచెలుగా అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్ మాట్లాడుతూ హాట్ డవలప్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటి వినతి మేరకు స్థానిక ఎమ్మెల్యే రాజాసింగ్ సహకారంతో కమ్యూనిటిహాల్ నిర్మాణ పనులకు భూమి పూజ చేసినట్లు తెలిపారు. డివిజన్ పరిధిలో రహదారులు,డ్రైనేజీ, విద్యుత్ తదిత అభివృద్ధి పనులు చేయించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు కె.రామకృష్ణ,స్థానికులు పాల్గొన్నారు.

ఉద్యమ కారునికి ఘన నివాళులు అర్పించిన కంటోన్మెంట్ నేతలు

ప్రభాకర్ అంతిమ యాత్రలో పాడె మోస్తున్న టీటీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ముప్పిడి

బేగంపేట జూన్ 24,ప్రభాతవార్త : ఆయనో ఉద్యమ కెరటం, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన సమయంలో ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర పాలకులపై పిడికిలి బిగించి ముందుకు నడిచిన వ్యక్తి.కంటోన్మెంట్ ప్రాంతంతో పాటు నగరంలోని పలు ప్రాంతాల వారు ఆయన పేరు చెప్పగానే ఇట్టే గుర్తు పట్టేంతగా గుర్తింపు తెచ్చుకున్నారు. కంటోన్మెంట్ వార్డు3 నుంచి మెంబర్‌గా పనిచేసారు. ఆయనే పి.ప్రభాకర్.ఇటీవల తెలంగాణా రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో సైతం ఆయన ఎంతో చురుగ్గా పాల్గొన్నారు.కంటోన్మెంట్ లో ఇటీవల నిర్వహించిన ప్రతి కార్యక్రమంలో ఆయన తెల్లని జుట్టు,తెల్లని చొక్కా,ఫ్యాంటుతో కనిపించారు.అయితే మెదడులో రక్తం గడ్డం కట్టడంతో సికింద్రాబాద్ పరిధిలోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చేరారు అయన.త్వరగా కోలుకొని వస్తాడనుకున్న ప్రభాకర్ శుక్రవారం మధ్యాహ్నం ఈ లోకాన్ని విడిచి వెళ్లిపోయారు.ఈ వార్త కంటోన్మెంట్ తో పాటు వివిధ నియోజకవర్గాల్లో ఆయనతో సన్నిహితంగా ఉన్న వారిని తీవ్రంగా కలచివేసింది.ఆసుపత్రిలో మృతి చెందిన ఆయన పార్థివ దేహాన్ని బాలంరాయిలోని ఇంటికి తరలించారు.ప్రభాకర్ కు భార్య ఇద్దరు కుమారులు,ఒక కుమార్తె ఉన్నారు.శనివారం ఉదయం మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రభాకర్ పార్థివ దేహం వద్ద నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబసభ్యులను ఓదార్చారు. మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు శనివారం ఉదయం ప్రభాకర్ రావు పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించడంతో పాటు ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు.

చిన్నతోకట్టలో ప్రభాకర్ అంత్యక్రియలు.. ఉద్యమ వీరుడు పి.ప్రభాకర్ అంత్యక్రియలు శనివారం బోయిన్‌పల్లి చిన్న తోకట్టలో నిర్వహించారు. బాలంరాయిలోని ఇంటి నుంచి బయలు దేరిన ప్రభాకర్ అంతిమ యాత్ర అన్నానగర్,బ్రూక్‌బాండ్,మస్తానా హోటల్,తాడ్ బండ్ మీదుగా సాగింది.ఈ యాత్రలో అశేష జనవాహని పాల్గొని ఉద్యమ వీరునికి కన్నీటి వీడ్కోలు పలికారు.టీటీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ముప్పిడి గోపాల్‌తో పాటు మర్రి రాజశేఖర్,గజ్జెల నాగేశ్, ఎర్రోళ్ల శ్రీనివాస్‌లు పాడెమోసి ప్రభాకర్‌తో తమకు ఉన్న సాన్నిహిత్యాన్ని గుర్తు చేసుకున్నారు.

విద్యావ్యవస్థలు.. పరిశ్రమలు సమిష్టిగా పని చేస్తేనే దేశాభివృద్ధి

ఎంజిఐటి కళాశాలలో జరిగిన జాతీయ స్థాయి సదస్సును జ్యోతి ప్రజ్వల చేసి ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రమోహన్

నార్సింగి, జూన్ 24 ప్రభాతవార్త : భారతదేశం అవనిలో అగ్రగామిగా నిలువాలంటే దేశంలోని "విద్యా సంస్థలు-పరిశ్రమలు" సమిష్టిగా పని చేయాల్సిన అవసరం ఉందని టిసిఎస్ కంపనీ ముఖ్య నవకల్పన ప్రచారకులు డాక్టర్ పి.హెచ్. అనంత దేశిక్ పేర్కొన్నారు. శనివారం గండిపేటలోని ఎంజి ఐటి కళాశాలో గణిత,ఆంగ్ల, నిర్వాహణ శాస్త్రాల ఔచిత్యంపై జాతీయ స్థాయి సమావేశంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అనంత దేశ్‌ముఖ్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ఇంజనీరింగ్ విద్యార్థులు అనేక సవాళ్లను అధిగిమిస్తేనే భవిష్యత్తులో ఉన్నత ఉద్యోగాలలో రాణిస్తారని తెలిపారు. ఎప్పటికప్పుడు ఆధినిక సాంకేతిక పరిజ్ఞానంను పెంచుకోవాలని, కమ్యూనికేషన్ స్కిల్స్‌ను పెంపొందించుకో వాలని సూచించారు. అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు నిరంతరం శ్రమిస్తేనే విజయం సాధిస్తారని స్పష్టం చేశారు. పదవీ విరమణ చేస్తున్న ప్రొఫెసర్ రాజిరెడ్డి మాట్లాడుతూ ఎంజి ఐటి కళాశాల ఆరంభం నుంచి తన సేవలను కళాశాల ఉన్నతికి విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి త్రికరణశుద్ధిగా అందించా నని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ శ్రీనివాస్‌రావ్, డాక్టర్ రాజా విశ్వనాథ్, ప్రొఫెసర్ సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

కౌశిక్‌రెడ్డిని ఎమ్మెల్సీ పదవి నుంచి తొలగించాలి

సైఫాబాద్, జూన్ 24 ప్రభాతవార్త: హుజురాబాద్‌లో జిఆర్ఎస్ సోషల్ మీడియా కెమెరామెన్ అజయ్‌ముదిరాజ్‌పై దాడి చేసి చిత్రహింసలు పెట్టడమే కాకుండా ముదిరాజ్ కులాన్ని అసభ్యపదజాలంతో దూషించిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ సేవా సమాఖ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. కౌశిక్‌రెడ్డిని ఎమ్మెల్సీ పదవి నుంచి తొలగించాలని గవర్నర్‌కు సమాఖ్య విజ్ఞప్తి చేసింది. ముదిరాజ్ జాతిని అవమానించిన కౌశిక్‌రెడ్డి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని సమాఖ్య నాయకులు బండి కృష్ణముదిరాజ్, పంజా మనోహర్‌ముదిరాజ్ శనివారం నాడిక్కడ పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. లేని పక్షంలో కౌశిక్‌రెడ్డిని బయట తిరగనీయబోమని ముదిరాజ్‌లంతా వెంబడించి తగిన బుద్ధి చెపుతారని హెచ్చరించారు. ఇప్పటికే ముదిరాజ్ కులస్తులు పలు పోలీస్ స్టేషన్‌లలో కౌశిక్‌రెడ్డిపై ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. కౌశిక్‌రెడ్డి వల్ల సిఎం కెసిఆర్‌కు, బిఆర్ఎస్ పార్టీకి చెడ్డ పేరు వస్తున్నదని పార్టీ పరువు పోతుందని హెచ్చరించారు.

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో దళిత బహుజన పార్టీ అన్ని స్థానాలకు పోటి

సైఫాబాద్, జూన్ 24 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని ఎమ్మెల్యే స్థానాలకు దళిత బహుజన పార్టీ పోటి చేస్తుందని పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్డమూరి కృష్ణస్వరూప్ ప్రకటించారు. పోటీ చేసే అభ్యర్థులకు ఎన్నికల గుర్తు కప్పు, సాసరను కేటాయించాలని కోరుతూ ఈ మేరకు కేంద్ర ఎన్నికల కమిషన్ కార్యదర్శికి విజ్ఞప్తి చేయడం జరిగిందని చెప్పారు. ఈ సందర్భంగా ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన తరువాత ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణలోని దోరలు, దోపిడీకులాల నేతృత్వంలోగల తోడు దోంగల పార్టీలైన బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీలను రానున్న ఎన్నికల్లో ఓడించడమే తమ లక్ష్యమన్నారు. 78 వసంతాల అగ్రకుల పాలకుల దోపిడీదారుల పాలనలో మేజార్టి దళిత బహుజన సమాజానికి అన్యాయం, విద్రోహమే జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు వసంతపాటిల్, ముఖ్య సలహాదారు వి.ఎల్.రాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు విద్యతోపాటు క్రీడలోరాణించాలి

విద్యార్థులకు ఆట సామాగ్రిని పంపిణి చేస్తున్న మహాలక్ష్మీరామన్‌గౌడ్

హైదరాబాద్, జూన్ 24 ప్రభాతవార్త: విద్యార్థులు విద్యను అభ్యసించడం తోపాటు క్రీడల్లో కూడా రాణించాలని హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ జి.మహాలక్ష్మీరామన్ గౌడ్ పిలుపు నిచ్చారు. క్రీడలు ఆరోగ్యానికి, ఉల్లాసానికి ఎంతో ఉపయోగపడతాయన్నారు. హిమాయత్ నగర్ డివిజన్‌లోని ముత్యాల్‌బాగ్‌లోగల సెయింట్ పీటర్స్ ప్రభుత్వ స్కూల్‌లో 4వ శనివారం 'నో బ్యాగ్స్ డే'ని పురస్కరించుకుని విద్యార్థులకు ఆట సామాగ్రిని పంపిణి చేసిన సందర్భంగా ఆమె మాట్లాడారు. విద్యార్థులను ఉత్తమ భారత భావి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపా ధ్యాయులపైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకుడు రామన్‌గౌడ్, నగర నాయకులు నర్సింగ్‌గౌడ్, మహేష్, మల్లేష్, జాకీ, సాయి, హితేష్, భాను, నదీమ్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద సంస్థలు ముందుకురావాలి : జంపనప్రతాప్

బోయిన్‌పల్లిలో ఉచిత వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న జంపనప్రతాప్ తదితరులు

కంటోన్మెంట్, జూన్ 24 ప్రభాతవార్త: పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కంటోన్మెంట్ మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. శనివారం 1వ వార్డు బోయిన

విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేస్తున్న దృశ్యం

పాఠశాల విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

హుస్నాబాద్‌రూరల్,జూన్24,ప్రభాతవార్త : మండలంలోని పందిల్ల గ్రామం ప్రాథమిక పాఠశాల అభివృద్ధికై గ్రామస్థులు ఏర్పాటు చేసిన నేను సైతం కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున రెండవ వార్డు సభ్యులు వేమిరెడ్డి నర్సక్కల కుమారుడు శశి కార్తీక్ వారి తలి ్లతం డ్రులతో కలసి ఆ గ్రామ సర్పంచ్ తోడేటి రమేష్ ఆధ్వర్యంలో విద్యా ర్థులకు పాఠశాల బ్యాగులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ తోడేటి రమేష్ వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బాణాల జయలక్ష్మి,అంగన్‌వాడీ టీచర్ శారధ,ఉపాధ్యాయులు అశోక్, రాజశ్రీ, శంకర్‌తో పాటు గ్రామస్థులు ఉప్పరపల్లి సంపత్,రజితతో పాటు తదితరులు పాల్గొన్నారు.

వాడని వస్తువులకు రీసైక్లింగ్ : మున్సిపల్ చైర్‌పర్సన్

కార్యక్రమం గురించి ప్రజలకు వివరిస్తున్న ఆకుల రజితవెంకన్న

హుస్నాబాద్‌టౌన్,జూన్24,ప్రభాతవార్త : వాడి వదిలేసిన లేదా విని యోగించకుండా అలాగే వదిలేసిన వస్తువులను రీసైకిలింగ్ చేసి విని యోగంలోకి తీసుకువచ్చేలా చూస్తామని హుస్నాబాద్ మున్సి పల్‌చైర్ పర్సన్ ఆకుల రజితవెంకన్న ప్రజకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా శనివారం హుస్నాబాద్ పట్టణంలోని 2వ వార్డులో రాష్ట్ర పురపాలక మంత్రి కేటీఆర్ ప్రతీ శనివారం పునరాలోచన దినం నిర్వహించాలనే ఆదేశాల మేరకు నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమ తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినియో గంలోలేని పాలచెప్పులు,షూస్‌లు, పాతబట్టలు, ప్లాస్టిక్‌వస్తు వులు, పాతపుస్తకాలు,తదితర వస్తువులను ఆర్ ఆర్ ఆర్ సెంటర్ల ద్వార సేకరించి వినియోగంలోకి తీసుకురావడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ బోజు రమాదేవి రవిందర్, మున్సి పల్ కమిషనర్ సుంకె రాజమల్లయ్య, శానీటరీ ఇన్స్‌పెక్టర్ జాలిగం శంకర్,అధికారులు రవికుమా ర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలతోనే రాష్ట్రాల అభివృద్ధి

-బిజెపి అక్కన్నపేట మండల అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు

ఇంటింటి ప్రచారంలో బిజెపి నాయకులు

అక్కన్నపేట,జూన్24,ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలతోనే రాష్ట్రలు అభివృద్ధి చెందుతున్నాయని బిజెపి మండల అధ్యక్షుడు బత్తుల గొల్లపల్లి వీరాచారి అన్నారు.శనిరం రోజున ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో భాగంగా మండలంలోని పంతుల్ తం డాలోని ఇంటింటికి తిరిగి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జనగామ వేణుగోపాల్‌రావు, నునావత్ మోహన్‌నాయక్, కర్ణకంటి నరేష్, సంతోష్, సంపత్, కళ్యాణ్‌విష్ణు, సురేష్‌నాయక్, వీరానాయక్, యాదగిరి, లక్‌పతి, గణేష్, రాకేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు న్యాయ విషయాలపై పరిజ్ఞానం అవసరం

-హుస్నాబాద్ కోర్టు అదనపు సివిల్ జడ్జి కృష్ణతేజ

మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జ్ కృష్ణతేజ్

అక్కన్నపేట,జూన్24,ప్రభాతవార్త : ప్రతీ విద్యార్థికి న్యాయ విషయా లపై పరిజ్ఞానం కలిగి ఉండాలని హుస్నాబాద్ కోర్టు అదన పు సివిల్ జడ్జ్ కృష్ణతేజ్ అన్నారు.శనివారం రోజున మండల కేంద్రంలోని ప్రభు త్వ ఉన్నత పాఠశాలలో మారకద్రవ్యాల నిర్మూ శన దినోత్స వం సంద ర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ విద్యా ర్థులు చదువుకునే వయస్సులో చెడు వ్యసనాలకు అలవాటు పడి తమ భవిష్యత్తును నాషనం చేసు కోవద్ద న్నారు. చట్టం న్యాయం అందరికీ ఒకే విదంగా ఉంటాయ న్నారు. న్యాయానికి గొప్ప,బీద అనే తేడా ఉండదన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాలోతు గంగాధర్‌నాయక్,న్యాయవాది దీకొండ ప్రవీణ్‌తో పాటు ఉపాధ్యాయులు లక్ష్మణ్,రవిందర్,రాజేంద్రప్రసాద్, వెంకటేశ్వర్లు, జగ్‌మాల్, రవికుమార్,సరిరాంతో పాటు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో పాడిగేదే మృతి



మృతి చెందిన పాడిగేదే

వెల్దుర్తి, జూన్24 ప్రభాతవార్త: వెల్దుర్తి గ్రామ పంచాయితీ పరిధిలోని శేరిలా గ్రామ శివారులో గల మస్తాన్ దర్గా వద్ద గల ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుత్ షాక్‌తో పాడిగేదే మృతి చెందింది. శేరిలాకు చెందిన ఎర్రోళ్ల యాదగిరికి చెందిన పాడిగేదే రోజులాగే శనివారం మేత కోసం బయటకు వెళ్లడంతో ట్రాన్స్‌ఫార్మర్ ఎర్త్ వైర్ పాడిగేదేకు తగలడంతో అక్కడిక్కడే మృతి చెందిందని బాధితుడు తెలిపారు. పాడిగేదే మృతి చెందడంతో భారీ నష్టం వాటిల్లిందని బాధితుడు తెలిపారు. ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరుతున్నాడు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

బెజ్జంకి, జూన్ 24, ప్రభాతవార్త : వీరాపూర్‌కి చెందిన చిలమల పవన్ అనే యువకుడు శుక్రవారం గ్రామంలోని కెనాల్‌లో ప్రమాదవ శాత్తు పడిపోయిన మరో యువకుడి ప్రాణాలను కాపాడడానికి ప్రయ త్నించి మృతి చెందగా శనివారం యువకుడి మృతదేహాన్ని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాకాల మహిపాల్‌రెడ్డి,నాయకులు లింగాల లక్ష్మణ్, కనగండ్ల తిరుపతి, కచ్చు రాజయ్య, సుధీర్‌రావు, బిజెపి రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ, కరివేద మహిపాల్‌రెడ్డి, శ్రీధర్‌రావులు పరామర్శించి ఓదార్చారు.

ఫర్టిలైజర్ దుకాణంలో తనిఖీ చేస్తున్న ఏఓ, ఎస్ఐ

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

వర్గల్, జూన్ 24 (ప్రభాతవార్త): ఆరుగాలం కష్టపడి పంటలను సాగుచేసే రైతులకు నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు అమ్మినట్లయితే కఠిన చర్యలు ఉంటాయని మండల వ్యవసాయాధికారి శేషశయన, గౌరారం ఎస్ఐ సంపత్‌కు మార్లు పేర్కొన్నారు. శనివారం మండలకేంద్రమైన వర్గల్‌తో పాటు గౌరారం గ్రామంలో ఉన్న ఫర్టిలైజర్స్ దుకాణాలను ఏఎస్ఐ మధుసూదన్‌రెడ్డితో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నకిలీ విత్తనాలు విక్రయించే దుకాణ దారులపై పిడి యాక్ట్ కింద కేసు నమోదు చేయడంతో పాటు దుకాణాలను సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ఎరువులు, విత్తనాలు, రసాయన మందులు ఏది కొనుగోలు చేసినా రైతులకు తప్పనిసరిగా రశీదు ఇవ్వాలని సూచించారు. అలాగే కాలంచెల్లిన మందులు, విత్తనాలను విక్రయించవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసి పరశురాం తదితరులు ఉన్నారు.

చాట్లపల్లిలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం

-చిన్నపాటి వర్షానికే ఇళ్ళలోకి చేరిన మురుగునీరు

-తడిసి ముద్దయిన నిత్యావసర సరుకులు

భూమల్ల రవి ఇంట్లోకి చేరిన మురుగునీరు

జగదేవ్‌పూర్, జూన్ 24 (ప్రభాతవార్త): జగదేవ్‌పూర్ మండల పరిధిలోని చాట్లపల్లి గ్రామంలో శనివారం సాయంత్రం కురిసిన కొద్దిపాటి వర్షానికి పలు వీధుల్లో ఇళ్ళలోకి నీరు చేరింది. గ్రామంలోని ఆయా వీధుల్లో డ్రైనేజీ వ్యవస్థ సరైనవిధంగా లేకపో వడంతో కురిసిన వర్షం నీరు ఎక్కడికి వెళ్ళే పరిస్థితి లేక ఇళ్ళ మధ్య నిలిచిపోవడంతో మురుగునీరు ఇళ్ళలోకి చేరింది. దీంతో గ్రామంలోని ఓ ఇంట్లో అద్దెకు ఉంటున్న భూమల్ల రవి ఇంట్లోకి నీరు చేరడంతో నిత్యావసర సరుకులు పూర్తిగా తడిసిపో యాయి. అలాగే ఎస్సీ కాలనీలో ఇళ్ళ మధ్యనే మురికినీరు ఎక్కడికక్కడ నిలిచిపో యింది. బిసి కాలనీ నుండి డ్రైనేజీ నిర్మాణం ఎస్సీ కాలనీ వరకు ఉండగా ఇక్కడి నుండి నిర్మించలేదని ఈ విషయమై అధికారులకు, ప్రజాప్రతినిధులకు పలుమార్లు తెలిపినప్పటికీ పట్టించుకోలేదని పేర్కొన్నారు. మురుగునీరు ఇళ్ళ ముందు నిలువడంతో వివిధ రోగాలభారిన పడే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మురుగుకాల్వను శుభ్రం చేయించాలని, డ్రైనేజీ లేని వీధుల్లో డ్రైనేజీ నిర్మాణం చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డిని పదవి నుండి తొలగించాలి

-ముదిరాజ్ సంఘం నాయకుడు లింగ సత్యనారాయణ

కెసిఆర్ చిత్రపటానికి వినతిపత్రం అందజేస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు

మర్కుక్, జూన్ 24 (ప్రభాతవార్త): ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డిని పదవి నుండి తొలగించి బిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని ముదిరాజ్ సంఘం నాయకుడు లింగ సత్యనారాయణ ముదిరాజ్ అన్నారు. మండలకేంద్రం మర్కుక్‌లో ముదిరాజ్ సంఘం నాయకులతో కలిసి శనివారం ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుజూరాబాద్‌లో ఎమ్మెల్సీ కౌశి కరెడ్డి ముదిరాజ్ నాయకునిపై ఇష్టానుసారంగా దూషించి బూతులు తిట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఒక ఎమ్మెల్సీ హోదాలో ఉంటూ ఇలాంటి చిల్లర రాజకీయాలు చేయడం సిగ్గుచేటని, అతన్ని వెంటనే పార్టీ, పదవి నుండి సస్పెండ్ చేసి అతనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు కుంట సత్యంముదిరాజ్, దండు శ్రీనుముదిరాజ్, లింగ భాస్కర్‌ముదిరాజ్, వెంకటేష్‌ముదిరాజ్‌లు ఉన్నారు.

ఎపిజివిబిలోని తక్కువ వడ్డీకి గృహరుణాలు : ప్రతాప్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న చైర్మెన్ కె.ప్రతాప్‌రెడ్డి

సంగారెడ్డి మున్సిపాలిటి జూన్ 24,ప్రభాతవార్త గృహరుణాలపై మిగితా బ్యాంకుల కంటే తమ బ్యాంకుల పరిధిలో వడ్డీరెట్లు తక్కువగా ఉన్నాయని ఎపిజివిబి బ్యాంక్ చర్మేన్ కె.ప్రతాప్‌రెడ్డి అన్నారు.శనివారం ఆయన సంగారెడ్డిలోని రీజినల్ కార్యాల యాన్ని సందర్శించారు.ఈసందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ తమ బ్యాంకుల పరిధిలో గృహరుణాలకు ప్రోసెసింగ్ ఫీజు లేదని అన్నారు.సెప్టెంబరు 30వరకు బ్రాంచిలలో హౌసింగ్ మేళా నిర్వహిస్తున్నామని ఈఆవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని చైర్మేన్ కె.ప్రతాప్‌రెడ్డి కోరారు.సమావేశంలో జనరల్ మేనేజర్ ఈశ్వర సుబ్ర మణ్యం, సంగారెడ్డి రీజినల్ మేనేజర్ ఎస్.ఎల్.ఎన్.ప్రసాద్,రాజ్‌మేక్ ఛీఫ్ మేనేజర్ శ్రీనివాస్ చెన్న బ్యాంకు సిబ్బంది తదితరుల పాల్గొన్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

పెద్దేముల్, జూన్ 24, ప్రభాతవార్త:

సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని మాజీ మంత్రి, ప్రస్తుత ఎంఎల్సీ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం తాండూ రు పట్టణంలోని ఎంఎల్సీ నివాసంలో పెద్దేముల్ మండలం మారెపల్లి గ్రామానికి చెందిన ముత్యాలప్పకు రూ.14 వేల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. మండల సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు పి.బలవంతురెడ్డి, రైతు సమన్వయ కమిటి అధ్యక్షుడు ఇందూరు ప్రకాష్, సీనియర్ నాయకులు తట్టెపల్లి నారాయన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తండాలో రేషన్ దుకాణం ఏర్పాటు పట్ల హర్షం

నందిగామ జూన్24,ప్రభాతవార్త : నందిగా మ గ్రామ పంచాయతీ పరిధిలోని బండ కుంట తండాలో రేషన్ దుకాణం ఏర్పాటు మంజూరు పట్ల పెద్దకుంట తండా మధ్య కుంట తండా,బండకుంట తండాల గిరిజనులు హర్షం వ్యక్తం చేశారు.నందిగామకు 5 కిలో మీటర్ల దూరంఒల ఉన్న తండాల ప్రజలు ప్రతినెలా రేషన్ సరుకుల కోసం బైపాస్ రోడ్డు దాటే క్రమంలో రోడ్డు ప్రమాదాలకు గురైయ్యేవారు.కాలినడకన నంది గామకు వస్తూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే వారు ఇటివలే తండాలో రేషన్ దుకాణం ఏర్పాటు చేయాలని నందిగామ సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి తహసీల్దార్‌కు మొరపెట్టుకున్నారు. ఏన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న గిరిజనుల కళ నేరవేరిందని తండాలో రేషన్ దుకాణం ఏర్పాటు పట్ల ఎమ్మెల్యే అంజయ్య యాదవ్,జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్‌కులకు గిరిజన ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశమైన దృశ్యం

ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి

తొగుట, జూన్ 24, ప్రభాతవార్త : మండల పరిధిలోని వెంకట్రావుపేట గ్రామ ప్రాథ మిక పాఠశాలలో శనివారం ప్రధానోపాధ్యాయురాలు సుజాత అధ్వర్యంలో విద్యా ర్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధా నోపాధ్యా యురాలు సుజాత మాట్లాడుతూ మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశా లలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా పాఠ్యపు స్తకాలు దుస్తులు, మధ్యాహ్నా భోజనం అందించడం జరుగుతుందన్నారు. ప్రతి సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు విధిగా పాల్గొనాలన్నారు. సమావేశంలో సర్పంచ్ పాత్కుల లీలదేవి వెంకటేశం, ఎస్ఎంసి చైర్మన్ కంకణాల అర్చన అంజనే యులు, ఉప సర్పంచ్ బండకాడి గణేష్, విద్యార్థుల తల్లిదండ్రులు కల్లెపు రాజు, చం దు, ఎంగలి లక్ష్మణ్, రాజు,నర్సింలు, యువకులు జహంగీర్, శివకోటి, యాదగిరి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

చొప్పదండి పిఎసిఎస్‌ను సందర్శించిన పిఎసిఎస్ చైర్మన్

చొప్పదండి పిఎసిఎస్ ఎరువుల, పురుగు మందుల గోదాములను పరిశీలిస్తున్న కొహేడ్ చైర్మన్ దేవేందర్‌రావు

కొహేడ, జూన్ 24, ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా చొప్పదండి సహకార సంఘాన్ని కొహేడ పిఎసిఎస్ చైర్మన్ పెర్యాల దేవేందర్‌రావు శనివారం సందర్శించారు. చొప్పదండి సహకార సంఘం అధ్యక్షులు మల్లారెడ్డిని కలిసి వ్యాపార అభివృద్ధి, సంఘ లావా దేవిలను అడిగి తెలుసుకున్నారు. చొప్పదండి సంఘం పంపిణీ చేసే ఎరువులు, పురుగుల మందులు, రైతులకు అందించే అప్పుల విధానాన్ని అడిగి తెలు సుకున్నారు. సంఘ సభ్యులు చనిపోయిన సమయంలో సొసైటీ ద్వారా దహన సంస్కారాలకు ఇచ్చే రూ.10 వేల అర్థిక సహాయాన్ని అడిగి తెలుసుకున్నారు. సంఘంలోని ఎరువులు, పురుగు మందుల గోదాములను పరిశీలించారు. చొప్పదండి సొసైటీ విధానాలను అదర్శంగా తీసుకొని తాము అమలు చేస్తామన్నారు.

90వ రోజుకు చేరిన రెవెన్యూ డివిజన్ దీక్షలు

దీక్షకు మద్దతు తెలిపిన ముదిరాజ్ సంఘం నేతలు

రిలే నిరాహార దీక్ష చేస్తున్న జేఏసీ నాయకులు, మద్దతు తెలిపి దీక్షలో కూర్చున్న ముదిరాజ్ సంఘం నాయకులు

రామాయంపేట, జూన్ 24, ప్రభాతవార్త ఃి రామాయంపేటను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని చేస్తున్న రిలే నిరాహార దీక్షలు శనివారం నాటికి 90వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షకు మద్దతుగా నేడు రామాయంపేట ముదిరాజ్ సంఘం పెద్దమొత్తంలో మద్దతు తెలిపి దీక్షలో కూర్చున్నారు. ఈసందర్భంగా వారు జేఏసీ నాయకులతో కలసి మాట్లాడుతూ రామాయంపేటకు ఎమ్మెల్యే పద్మాదేవేం దర్‌రెడ్డి రాకముందు రామాయంపేట ఒక వెలుగు వెలిగిందని, ఆమె కాలు ముహూ ర్యాన రామాయంపేట అనినన విధాలుగా దిగజారిపోయిందని రాజకీయంగా, సామా జికంగా, వ్యాపార రంగంలో అన్ని విధాలుగా దిగజారిపోయిందని ఎద్దేవా చేశారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే ఉద్దేశపూర్వకంగానే రెవెన్యూ డివిజన్ విషయంలో స్పందిం చడం లేదన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, జిల్లా ఇంచార్జి మంత్రి కలిసి రెవెన్యూ డివిజన్‌పై స్పష్టమైన హామీ ఇచ్చి, ముఖ్యమంత్రి కేసీఆర్‌తో మాట్లాడి వెంబడే రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేఖన పక్షంలో త్వరలో జరగబోయే శాసనసభ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేసే అభ్య ర్థికి వ్యతిరేకంగా ప్రచారం చేసి బిఆర్ఎస్ నాయకులను ఓడకొట్టడమే లక్ష్యంగా పెట్టుకొని పని చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు, ముదిరాజ్ సంఘం పెద్దలు పాల్గొన్నారు.

గుర్తుతెలియని మహిళా మృతదేహం లభ్యం

హత్నూర జూన్ 24, ప్రభాతవార్త: హత్నూర పోలీస్‌స్టేషన్ పరిధిలోని రోయ్యపల్లి గ్రామశివారులో శనివారం గుర్తుతెలియని మహిళ శవంను గుర్తించినట్లు జిన్నారం సి.ఐ.వేణుకుమార్ తెలిపారు. సుమారు 35సంవత్సరాల వయస్సుగల మహిళను గుర్తుతెలియని వ్యక్తులు ఒకవారం క్రితం హత్యచేసి పడేసినట్లు తెలుస్తోందని అన్నారు. గ్రామానికి చెందిన గోర్ల కాపరులు గుర్తించి సమాచారం ఇవ్వగా సంఘటన స్థలంను పరిశీలించామని అన్నారు. జనసంచారంలేని ప్రదేశంలో హత్యజరిగినట్లు గుర్తించామని అన్నారు.స్థానిక విఆర్ఏ ఫిర్యాదు మేరకు కెసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాట్లు సి.ఐ.తెలిపారు. సిఐ.వెంట హత్నూర ,జిన్నారం ఎస్ఐలు లక్ష్మారెడ్డి,విజయ్‌కుమార్‌లు ఉన్నారు.

సంగారెడ్డిలో పాడికౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ముదిరాజ్ సంఘం నాయులు

సంగారెడ్డి మున్సిపాలిటి జూన్ 24,ప్రభాతవార్త: ముదిరాజ్‌ల పట్ల శాసనమండలి సభ్యుడు పాడికౌశిక్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యాలకు నిరసనగా జిల్లా కేంద్రమైన సం గారెడ్డిలో శనివారం ముదిరాజ్ మహసభ ఆధ్వర్యంలో పాడికౌశిక్‌రెడ్డి దిష్టిబో మ్మను దగ్ధం చేశారు. సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు పులిమామిడిరాజు ఆధ్వర్యంలో ఐబి నుండి కొత్తబస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. వెంకన్న, మల్లేశం,నగేష్,పి.రమేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ

శంకర్‌పల్లి, జూన్ 24 ప్రభాతవార్త: వాల్మీకి ఫౌండేషన్ 15వ వార్షికోత్స వం సందర్భంగా శంకర్‌పల్లి తెలంగాణ మోడల్ స్కూ ల్ విద్యార్థినులకు, జడ్‌పి బాలికల పాఠశాల కెజిబివిలో చదువు తున్న విద్యార్థినులకు శానిటరీ ప్యాడ్స్‌ను శనివారం పంపిణీ చేశారు. అలాగే జడ్‌పిహెచ్ఎస్ బాలురకు వెయ్యి స్కూల్ బ్యా గ్లు, 20 సైకిళ్లు, స్పోర్ట్స్ కిట్లను కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ మంజుల అనగాని, ఇంటర్నేషనల్ బ్యాడ్మింటన్ ఆటగాడు ఖదర్‌వల్లి కృష్ణ ప్రియ, తిమ్మయ్యగారి వాణి పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ చదువుతో పాటు ఆరోగ్యం, పరిశు భ్రత పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. వాల్మీకి ఫౌండేషన్ చైర్మన్ సూర్యగణేష్ వాల్మీకి, జనరల్ సెక్రటరీ హరికిషన్ వాల్మీ కి మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుంచి సమాజ సేవలో తమ ఫౌండేషన్ పని చేస్తోందని అన్నారు.

మాడల్ స్కూల్, కెజిబివి పాఠశాలలను సందర్శించిన అనంతరం ప్రిన్సిపాళ్లతో మాట్లాడుతున్న జిల్లా విద్యాధికారి రాధాకిషన్, ఎంఈఓ బుచ్యానాయక్

పాఠశాలలను సందర్శించిన డిఈవో

నర్సాపూర్, జూన్ 24, ప్రభాతవార్త: నర్సాపూర్ మండలంలోని జక్కపల్లి మోడల్ స్కూల్‌ను, చిప్పల్‌తుర్తిలో గల కెజిబివి పాఠశాల లను శనివారం జిల్లా విద్యాధికారి రాధాకిషన్, మండల విద్యాధికారి బుచ్యానాయక్ తో కలిసి సందర్శించారు. ఈసందర్భంగా జక్కపల్లి టిఎస్ఎంఎస్ కళాశాల హాస్టల్‌ను ప్రారంభించాలని అదేవిదంగా పిల్లలందరికి అన్నివిదాల సౌకర్యాలు కల్పించాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ విజయలక్ష్మిని,కెజిబివి పాఠశాల ప్రత్యేకాధికారి శ్వేత లను ఆదేశించారు. అదేవిదంగా చిప్పల్‌తుర్తిలోని కెజిబివి పాఠశాలను సందర్శించి కళాశాల హాస్టల్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి రాధాకిషన్ వీరిద్దరికి పాఠశాల పనితీరు , హాస్టళ్ళ ను మంచిగా నడిచే విదంగా చూడాలని వారికి తెలియజేశారు. అంతేగాక పలు సూచనలు, సలహాలను ఇవ్వడం జరిగింది.ఈ మేరకు ఈ పాఠశాలలో వసతులు, సౌకర్యాలు ఏవిదంగా ఉన్నాయి,బోజనం ఏవిదంగా పెడుతున్నారు తదితర విషయాలను విద్యార్థులను ఆయన అడిగి తెఎలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విధ్యాధి కారి రాధాకిషన్‌తో పాటు, మండల విధ్యాధికారి బుచ్యానాయక్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, కెజిబివి పాఠశాల ప్రత్యేకా ధికారి శ్వేత, సిఆర్‌పి భైరవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జల హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు

జలాంజనేయ స్వామి పూజల్లో పాల్గొన్న భక్తులు

నర్సాపూర్ రూరల్, జూన్ 24.ప్రభాతవార్త: నర్సాపూర్ మెదక్ ప్రధాన రోడ్డులోని పెద్దచింతకుంట గ్రామ శివారులో వెలిసిన జలహ నుమాన్ ఆలయంలోశనివారం పురస్కరించుకొని శ్రీజలాంజనేయ స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు భక్తులు భక్తి శ్రద్దలతో నియమ నిష్టలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలను ఆలయ పూజారి రాధాకృష్ణశర్మ, శివ,రాజు పంతుళ్ళ అధ్వర్యంలో వేద మం త్రాల మధ్యన జలాంజనేయస్వామికి జలాబిషేకం,పంచామృ తాబి షేకం, చందన లేపనం, వంటి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. ఈమేరకు మధ్యాహ్నం దాతలు నిర్వ హించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని అన్నదానాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలోఆలయ పూజారి రాధాకృష్ణశర్మ, శివ,రాజు పంతుళ్ళు, ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

రెండో విడత గొర్రెలు పంపిణీకి సిద్ధం

యాదవులకు పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉన్న గొర్రెలు

నర్సాపూర్, జూన్ 24.ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం యాదవ సోదరులకు గొర్రెల పెంపకం చేయాలని దీంతో యాదవులు అభివృద్ధి చెందాలన్న ఉద్దేశ్యంతో ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణీ కార్యక్రమం మొదటి విడత గొర్రెల పంపిణీ పూర్తి కాగా ప్రస్తుతం రెండవ విడత గొర్రెల పంపిణీ కి సిద్ధం అయ్యింది. ఈమేరకు నర్సాపూర్ మండల పరిధిలోని కాజిపేట గ్రామానికి రెండవ విడత గొర్రెల పంపిణీలో గ్రామంలోని సుమారు 12 యూనిట్లకు గొర్రెల పంపిణీ కి గొర్రెలను గ్రామానికి తీసుకురావడం జరిగింది. కాజిపేట గ్రామంలో మొదటి విడతలో పలువురి యాదవులకు గొర్రెల పంపిణీ చేయగా ఇప్పుడు రెండవ విడత గొర్రెలు పంపిణీ చేయడానికి ప్రభుత్వం నుండి గొర్రె లు వచ్చాయి,. ఈ గొర్రెలు 12 మంది యూనిట్ల సభ్యులకు మంజూ రు కాగా పంపిణీ చేయన్నుట్లు ఆ గ్రామ సర్పంచ్ హేమలత మద న్‌మోహన్ తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభు త్వం యాదవులకు గొర్రెలు పంపిణీ చేఉయడంతో వారు అభివృద్ధి చెందుతున్నారని అన్నారు. అంతేగాక రెండవ విడత గొర్రెలు పంపిణీ చేయడానికి గొర్రెలను గ్రామానికి తీసుకురావడం యాదవులకు ఎంతో శుభపరిణామమని అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు యాదవ సంఘం సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు మదన్‌మోహన్ ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్‌లో భారీ వర్షం.. రైతుల్లో ఆనందం

నర్సాపూర్, జూన్ 24.ప్రభాతవార్త: నియోజకవర్గ కేంద్రమైన నర్సాపూర్‌లో శుక్రవారం భరీగా వర్షం కురిసింది. దీంతో రైతులు ఆ

మునిపల్లిలో సిసి రోడ్డు పనులకు శ్రీకారం

మునిపల్లి, జూన్ 24, ప్రభాతవార్త: మండల కేంద్రమైన మునిపల్లి గ్రామంలో శనివారం సిసి రోడ్డు నిర్మాణానికి ఎంపిపి అధ్యక్షులు గౌడిగా మా శైలజ శివశంకర్‌రెడ్డి, జడ్పీటిసి సభ్యులు పైతరం మీనాక్షి సాయి కుమార్‌లు భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆదేశాల మేరకు గ్రామం లో సిసి రోడ్డు పనులను ప్రారంభించినట్లు ఎంపిపి, జడ్పీటిసి సభ్యులు వివరించారు. గ్రామాల అభివృద్దే లక్ష్యంగా అభివృద్ధి పనులు నిర్వహి స్తున్నట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే సహాయ సహకారాలతో మండలం అన్ని రంగాల్లో అభివృద్ధితో ఉరకలు వేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొ న్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సాయికుమార్, సతీష్‌కు మార్, బాబుపాటిల్, సర్పంచ్ వీరన్న పాటిల్, మండల యువత అధ్యక్షు లు ఆనంద్‌రావు గ్రామ కమిటి అధ్యక్షులు నర్సింలు, వార్డు సభ్యులు సిద్దు ల్ స్వామి, రాము, సతీష్, గ్రామస్థులు భాస్కర్‌రెడ్డి, చిన్న, మన్నే ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

మధ్యాహ్న భోజన వంటకాలను పరిశీలిస్తున్న ఎంఈఓ శ్రీనివాస్

ఝరాసంగం, జూన్ 24, ప్రభాతవార్త: పాఠశాలలో విద్యను అర్జిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని మండల విద్యాధికారి ఎన్ శ్రీనివాస్ సూచించారు. మండల కేంద్రమైన ఝరాసంగంలోని కస్తూ ర్బా గాంధీ బాలికల పాఠశాలను ఎంఈఓ శ్రీనివాస్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందచేస్తున్న మధ్యాహ్న భోజనం రుచి చూశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం వంట నిర్వాహకులకు పలు సూచనలు చేస్తూ విద్యార్థులకు అందించే భోజనం నాసిరకంగా ఉంటే నిర్వాహకులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. వం ట గదిని, వంట పాత్రలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వివరించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పాఠ శాల స్పెషల్ ఆఫీసర్ నిర్మలకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మీ, అరుణ, శ్రీదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

హెల్మెట్ ధరిద్దాం-ప్రాణాలకు రక్షణ కల్పించుకుందాం

-జహీరాబాద్ డిఎస్పి వి రఘు

సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్పి రఘు దృశ్యం

జహీరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త: ద్విచక్ర వాహనాలు తోలే ప్రతి వ్యక్తి విధిగా హెల్మెట్‌ను ధరించాలని డిఎస్పి వి రఘు సూచించారు. శని వారం పోలీసు శాఖ, సంగారెడ్డి హోప్ న్యూరో హాస్పిటల్‌ల ఆధ్వర్యంలో వాహనాల చోదకులకు హెల్మెట్ ధరింపుతో కలిగే ప్రయోజనాలపై అవ గాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి డిఎస్పి వి రఘు ము ఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. హెల్మెట్ ధరించకుంటా వాహనాలు తోలితే ప్రమాదాలు జరిగిన సందర్భంలో తలకు గాయాలు అయ్యే అవకాశాలు ఉంటాయని, దీంతో నిండు ప్రాణాలకు హాని కలిగే అవకా శాలు ఉంటాయన్నారు. హెల్మెట్ లేకుండా వాహనాలు తోలిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐ తోట భూపతి, ఎస్ఐలు కె శ్రీకాంత్, ఎం కాశీనాథ్, హోప్ న్యూరో హాస్పిట్ ఎండి డాక్టర్ తలారి కృష్ణమూర్తి, పోలీసులు, ఆసుపత్రి సిబ్బంది, వాహన చోదకులు పాల్గొ న్నారు. అంతకు ముందు హోప్ న్యూరో ఆసుపత్రి వారు బైక్ రైడర్స్‌ల కు, పోలీసు సిబ్బందికి హెల్మెట్‌లను అందచేశారు. పట్టణంలోని బస్టాండ్ నుంచి ఎంఆర్‌హెచ్ఎస్ పాఠశాల గుండా కుమార్ హోటల్ వరకు హెల్మెట్‌లు ధరించి బైక్ ర్యాలీని నిర్వహించారు.

నేడు డయల్ యువర్ డిఎం : డిపో మేనేజర్

జహీరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త: ఈ నెల 25వ తారీఖున పట్టణం లోని ఆర్టీసి డిపోలో డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నట్లు జహీరాబాద్ ఆర్టీసి డిపో మేనేజర్ రజిని కృష్ణ తెలిపారు. 25న ఉదయం 11.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమం కొనసాగుతుందన్నారు. డిపో పరిధి లోని ఆయా గ్రామాల ప్రయాణీకులు మెరుగైన రవాణా సౌకర్యం కోసం అందించాల్సిన సేవలపై సూచనలు చేయాలని సూచించారు. ప్రయాణీ కులు 9154298656కు ఫోన్ చేసి విలువైన సూచనలు, సలహాలు అం దచేసి డిపో అభ్యున్నతికి తమ వంతు సహకారం అందించాలని డిపో మేనేజర్ రజిని కృష్ణ వివరించారు.

ముదిరాజ్‌లను దూషించడం తగదు

ఏఎస్ఐ సునీతకు వినతిపత్రం అందజేస్తున్న ముదిరాజ్ నాయకులు

పెద్దశంకరంపేట, జూన్24 ప్రభాతవార్త: ముదిరాజ్‌లను కించపరుస్తూ పరుష పదజాలంతో దూషించిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి వెంటనే క్షమా పన చెప్పాలని మండల ముదిరాజ్ సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. శనివారం ముదిరాజ్ సంఘం నాయకులు పట్టణంలో నిరసన వ్యక్తం చేసి ఏఎస్ఐ సునీతకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పున్నయ్య, సభ్యులు రవీం దర్, శ్రావణ్, శంకరయ్య, సర్వేష్, రాములు, భాస్కర్ ఉన్నారు.

ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య

పెద్దశంకరంపేట, జూన్24 ప్రభాతవార్త:ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ప్రిన్సిపాల్ అవనీష్‌రెడ్డి అన్నా రు. శని వారం పెద్దశంకరంపేట, టేక్మాల్ మండల పరిధిలోని ఎల్లుపేట, చీకోడ్, వెల్పుగొండ, కొత్తలింగాయిపల్లి తదితర గ్రామాల్లో లెక్చరర్లతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రభు త్వ జూనియర్ కళాశాలలో అందిస్తున్న వసతులపై వివరించారు. అన్ని గ్రూపులకు లెక్చరర్లు అందుబాటులో ఉన్నారని, విద్యార్థులు ఈ అవకాశా న్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు అనంతరాజ్, రమేష్, ప్రభాకర్, రాజు, శ్రీశైలం, అభిలాష్, సోమరాజు, కిష్టారెడ్డి, విజయభాస్కర్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అందిస్తున్న వసతులపై వివరిస్తున్న ప్రిన్సిపాల్ అవనీష్‌రెడ్డి

భద్రాచల రాములోరి సన్నిధిలో నీలం మధు

మూడోసారి కెసిఆర్ సిఎం కావాలని పూజలు

స్వామివారి సన్నిధిలో వేదపండితులతో నీలం మధు

పటాన్‌చెరువు, జూన్ 24, ప్రభాతవార్త: భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి సన్నిధిలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముది రాజ్ స్వామివారిని దర్శిం చుకొని వచ్చే ఎన్ని కల్లో బీఆర్ఎస్ పార్టీ అత్యంత భారీ మెజా రిటీతో గెలిచి మూడో సారి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మళ్లీ ముఖ్య మంత్రి కావాలని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదపం డితుల ఆశీర్వచనాన్ని స్వీకరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఎక్కడా తిరుగులేని ఆధిక్యత ప్రదర్శించి మూడోసారి కూడా అధికారం చేపట్టేలా శ్రీరాముడు చూడాలని కోరినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షే మం కోసం నిరంతరం పాటుపడుతున్న సీఎం కేసీఆర్ ఆయురారోగ్యాలతో చల్లగా ఉండి నిరంతరం ప్రజలకు సేవలు అందించాలని, ముఖ్యమంత్రిని ఆదర్శంగా తీసు కుని నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు నీలం మధు తెలి పారు. అలాగే నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో కొనసాగాలని ఆ దేవుని కోరుకున్నట్లు ఆయన చెప్పారు.

ఏపీజీవీబీ రుణాలపై అతితక్కువ వడ్డీ రేట్లు

విలేకరులతో మాట్లాడుతున్న ఏపీజీవీబీ మేనేజర్లు

పటాన్‌చెరువు, జూన్ 24, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకులో అన్ని రకాల గృహ రుణాలపై మిగతా బ్యాంకులన్నిటికన్నా తక్కువ వడ్డీ రేట్లు అని ఏపీజీవీబీ బ్యాంకు ఛైర్మన్ కె.ప్రతాప్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఏపీజీవీబీ అశోక్‌న గర్ రాస్‌మెక్ మరియు సంగారెడ్డి రీజినల్ కార్యాలయాన్ని ఛైర్మన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గృహ రుణాలు, వివిధ రుణా ల్లో ఏపీజీవీబీ లోనే అతితక్కువ వడ్డీ రేట్లు కలిగి ఉందన్నారు. గృహ రుణాలపై ఎలాంటి ప్రాసెసింగ్ ఫీజు లేదని, సెప్టెంబర్ 30వ తేదీ వరకు ఏపీజీవీబీ అన్ని బ్రాంచులలో హౌసింగ్ మేళా నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. వినియో గదారులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఏపీజీవీబీ బ్యాంక్ ఛైర్మన్ కె.ప్రతాప్‌రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ కె.ఈశ్వర సుబ్ర మణ్యం, సంగారెడ్డి రీజినల్ మేనేజర్ ఎస్.ఎల్.ఎన్.ప్రసాద్, అశోక్ నగర్ రాస్ మెక్ చీఫ్ మేనేజర్ శ్రీనివాస్ చెన్న, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

కనీస వేతనాలు పెంపు కోసం ఉద్యమం : రాజయ్య

సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు కె.రాజయ్య

పటాన్‌చెరువు, జూన్ 24, ప్రభాతవార్త: రాష్ట్రంలో కనీస వేతనాలు వెంటనే పెంచాలని సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు కె.రాజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని శ్రామిక భవన్‌లో జరిగిన సీఐటియు కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది సంవత్స రాలు అవుతున్న కనీస వేతనాలు పెరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కనీస వేతనం పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. కనీస వేతనాలకై రాష్ట్రవ్యాప్తంగా జాత వస్తుందని, కార్మికులంతా సంఘటితంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. వచ్చే నెలలో కలెక్టరేట్ ముట్టడి, ఎక్కడికక్కడ ధర్నాలు చేయడం జరుగుతుందని తెలిపారు. కనీస వేతనం కోసం జరిగే ఆందోళనలో అందరూ కార్మికులంతా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు నాయకులు శ్రీధర్‌రావు, మధుసూదన్‌రెడ్డి, రవి, వెంకటేశ్వర్లు, శేఖర్, సత్తయ్య, నరసింహ్మగౌడ్, సంతోష్‌గౌడ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వాహనం ఏర్పాటు చేసిన సంతోష్‌రెడ్డి

పాఠశాల విద్యార్థులతో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సంతోష్‌రెడ్డి

గుమ్మడిదల, జూన్ 24, ప్రభాతవార్త: గుమ్మడిదల మండలం కొత్తపల్లి ప్రాథమిక పాఠశాలకు విద్యార్థులు రోజువారిగా మూడు కిలోమీటర్ల మేర కాలినడకన పాఠశాలకు వెళ్లాల్సివస్తుంది. కొత్తపల్లితాండ నుంచి నల్లవల్లి ప్రభుత్వ పాఠశాలకు రవాణా సౌకర్యం లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులను రోజు ఉద యం, సాయంత్రం తీసుకువెళ్లి తీసుకురావడానికి ఆటోను ఏర్పాటు చేయమని గ్రామ నాయకులు కొత్తపల్లితాండ వాసులు కోరగా తక్షణమే స్పందించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు యావన్నగారి సంతోష్‌రెడ్డి వారికి వాహన ఏర్పాటు చేసుకోవ డానికి కావలసిన నగదును సంవత్సరానికి రూ.70 వేలు అందించి ఆటోను ఏర్పాటు చేయడం జరిగింది. కాలినడకన వెళ్లాల్సిన విద్యార్థులకు వాహనం సమకూర్చడంతో ఆనందంతో కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆంజనేయులు, మల్లేష్‌గౌడ్, బీఆర్ఎస్వి మండల అధ్యక్షులు రాము, గోవర్ధన్‌రెడ్డి, నాగిరెడ్డిగూడెం బీఆర్ఎస్ అధ్యక్షులు కర్ణాకర్‌రెడ్డి, సూరారం మహేష్, మల్లారెడ్డి, కొలాను వెంకట్రామ్‌రెడ్డి, రవి, ప్రభాకర్, మల్లేష్, నారాయణ, నర్సింలు, ఆగం మల్లేశం, శివ, రాములు, రమేష్, బాలకృష్ణ పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

కంది, జూన్ 24, ప్రభాతవార్త: మండల కేంద్రమైన కంది గ్రామ శివారులో హనుమాన్ మందిరంకు వెళ్లే దారిలో బీడు పడిన భూమిలో గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహాన్ని కనుగొకన్నట్లు పోలీసులు వివరించారు. పోలీసుల కథనం ప్రకారం... భీడుబారిన భూమిలో గుర్తు తెలియని మగ వ్యక్తి (40 నుంచి 45 సంవత్సరాల వయసు గల) వ్యక్తి మృతదేహం పడిఉన్నట్లు గుర్తించామన్నారు. మృతదేహం పక్కలో నల్లని లోయర్ ప్యాంటు పసుపు పచ్చని షర్ట్ ఉందన్నారు. గుర్తు తెలియని వ్యక్తి గత కొంత కాలంగా ఈ ప్రాంతంలో బిక్షాటన చేస్తూ జీవించే వాడని, శనివారం ఉదయం సైతం గుర్తు తెలియని వ్యక్తి కంది ప్రాంతంలో తిరిగా డినిట్లు ప్రజలు పేర్కొంటున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. గుర్తు తెలియని వ్యక్తి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి మార్చురీలో భద్రపర్చినట్లు పేర్కొన్నారు. గుర్తు తెలియిన వ్యక్తిని గుర్తిస్తే సంగారెడ్డి రూరల్ 8712656746 లేదా సంగారెడ్డి రూరల్ సిఐ 8712656719లకు సమాచారం అందించాలని రూరల్ ఎస్ఐ వివరించారు.

మంత్రి హరీష్‌రావును కలిసి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు

మిరుదొడ్డి, జూన్ 24, ప్రభాతవార్త : మండల కేంద్రంతో పాటు మండల పరిధి లోని అయా గ్రామాలలో ఉన్న పలు సమ స్యలపై రాష్ట్ర అర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావును కలిసి శనివారం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట అంజిరెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంజిరెడ్డి మాట్లాడుతూ మంత్రి హరీష్‌రావుకు వినతి పత్రం అందజేయడంతో అయన సమస్యల పరిష్కారా నికి సానుకూలంగా స్పందారని తెలిపారు. త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చి నట్లు వివరించారు. అయన వెంట పార్టీ నాయకులు పర్శరాములుగౌడ్, పసులకాడి అంజయ్య, కంది బాబు తదితరులు ఉన్నారు.

వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని యువకుడి మృతి

జహీరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త: పట్టణ శివారులోని అల్గోల్ ఎక్స్‌రోడ్డులో గుర్తు తెలియని వాహనం ఢీకొన్న సంఘటనలో గుర్తు తెలియని యువకుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం రాత్రి 8 గంటల ప్రాంతంలో చోటు చేసుకుంది. ఎస్ఐ కె శ్రీకాంత్ కథనం ప్రకారం ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. అల్గోల్ ఎక్స్‌రోడ్డులోని డౌన్ టౌన్ హోటల్ ముందర జాతీయ రహదారి 65 బైపాస్ రోడ్డుపై నడుచుకుంటూ వెళుతున్న గుర్తు తెలియని యువకుడు (25 నుంచి 30 సంవత్సరాల మధ్య)ని గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో గుర్తు తెలియని యువకుడు అక్కడికి అక్కడే మృత్యువాత పడ్డాడన్నారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జహీరాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు. శవానికి పోస్టుమార్టం నిర్వహించి మార్చురీలో భద్రపర్చినట్లు ఎస్ఐ శ్రీకాంత్ పేర్కొ న్నారు.గుర్తు తెలియని వ్యక్తిని గుర్తిస్తే 8712656763కి సమాచారం అందించాలని ఎసై వివరించారు.

విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్‌లు అందచేయాలి

కంది, జూన్ 24, ప్రభాతవార్త: విద్యా సంవత్సరం ఆరంభమై రోజులు గడుస్తున్నా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫారంలు అందచేయకపోవడం విడ్డూరంగా ఉందని, పాఠ్యపుస్తకాలు లేనిదే విద్యా ప్రమాణాలు ఎలా సాధ్యమవుతాయని, యూ నిఫాంలు లేనిదే విద్యార్థుల్లో ఎలా క్రమ శిక్షణ అలవడుతుందని ఎస్ఎఫ్ఐ నాయ కులు అనిల్, ప్రశాంత్ ప్రశ్నించారు. శనివారం మండల కేంద్రమైన కందితో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అనిల్, ప్రశాంత్‌లు మాట్లాడుతూ విద్యను అందు కుంటున్న విద్యార్థుల్లో కేవలం 40 శాతం మంది విద్యార్థులకు కూడా పాఠ్యపు స్తకాలు అందించలేదని విచారం వ్యక్తం చేశారు. అన్ని తరగతుల విద్యార్థులకు హిందీ పుస్తకాలు 50 శాతం మాత్రమే పంపిణి చేశారన్నారు. 7వ తరగతి విద్యా ర్థులకు గణితం, తెలుగు పుస్తకాలు పూర్తి స్థాయిలో రాలేదని విచారం వ్యక్తం చేశారు. 9, 10 వ తరగతి విద్యార్థులకు హిందీ పుస్తకాలు పంపిణి చేయలేదన్నారు. ఆయా పాఠశాలల్లో ఖాళీగా ఉన్న నైట్ వాచ్‌మెన్, అటెండర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాలలకు విద్యుత్ సరఫరా ఉచితంగానే చేయాలని సూచించారు. విద్యార్థులకు తాగు నీటి సౌకర్యం, ఆర్ఓఆర్ ప్లాంట్ ఏరాస్పటు చేయాలని, పాఠశాలల్లో అక్షయ పాత్ర భోజనం పప్పు ఒకటి ఇవ్వడం కాకుండా పౌష్టికాహారం అందించాలని, కూరగాయలు, గుడ్లు, పల్లి పట్టీలు అందించాలని హితువు పలికారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పాఠశాలల విద్యార్థులు అవసరమై న అన్ని సౌకర్యాలను వెంటనే కల్పించాలని అనిల్, ప్రశాంత్‌లు డిమాండ్ చేశారు.

సమన్వయంతో పని చేద్దాం-అభివృద్ధి సాధించుకుందాం

-మండల సభలో అధికారులు, ప్రజాప్రతినిధులు

మండల సభలో మాట్లాడుతున్న అధికారుల దృశ్యం

న్యాల్‌కల్, జూన్ 24, ప్రభాతవార్త: మండల అభివృద్ధికి సమన్వయంతో పని చేసుకోవాల్సి న అవసరం ఉందని అధికారులు, ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపిపి అధ్యక్షులు అంజమ్మ అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ప్రజాప్రతినిధులు మండలంలో విద్యుత్ సమస్య తాండ విస్తోందని, పలు మార్లు సమస్యను విన్నవించినా పట్టించుకునే వారు కరువయ్యా రని ప్రజాప్రతినిధులు విచారం వ్యక్తం చేశారు. ఇందుకు స్పందించిన విద్యుత్ ఏఈ అర్జున్ గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలు పరిష్కరిస్తామని హామి చేశారు. ఆయా శాఖల అధికారులు తమ శాఖలకు సంబందించిన ప్రగతిని సభలో చదివి వినిపించారు. కార్యక్రమంలో ఎంపిపి ఉపాధ్యక్షులు గౌసోద్దిన్, తహసీల్దార్ మునీ రోద్దిన్, ఎంపిడిఓ వెంకట్‌రెడ్డి, ఎంపిఓ సురేష్, ఏపిఓ రంగారావు, ఎపిఎం కుమార్, ఎంఈఓ మారుతి రాథోడ్, పంచాయితీరాజ్ ఏఈ క్రిష్ణ, మిషన్ భగీరథ డిఈ సాబేర్ హుస్సేన్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సాయినగర్‌లో ఇంటింటికి బిజెపి

సాయినగర్‌లో ఇంటింటికి బిజెపిలో పాల్గొన్న గోదావరి అంజిరెడ్డి

రామచంద్రాపురం, జూన్ 24, ప్రభాతవార్త: రామచంద్రాపురం పట్టణంలోని సాయినగర్ కాలనీలో శనివారం భారతీయ జనతా పార్టీ నాయకులు ఇంటింటికి బిజెపి కార్యక్రమం నిర్వహించారు. సాయినగర్ కాలనీలోని 281, 282 బూత్‌లలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోదావరి అంజిరెడ్డి పాల్గొని బిజెపి ప్రభుత్వం 9 సంవత్సరాలలో చేపట్టిన అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కరపత్రాలను అందించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పార్టీ రామచంద్రా పురం ప్రదాన కార్యదర్శి బలరాం, బిజెపైఎం అధ్యక్షులు ప్రవీణ్‌యాదవ్, నాయకు లు భూపాల్‌రెడ్డి, రాంబాబు, నారాయణ, రాజు, పెంటరెడ్డి, కృష్ణరెడ్డి పాల్గొన్నారు.

వనదుర్గమ్మను దర్శించుకున్న ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి

ఏడుపాయల దుర్గమ్మను దర్శించుకుంటున్న ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి దృశ్యం

పాపన్నపేట, జూన్ 24, ప్రభాతవార్త: స్వయంభూవుగా కొలువుండి భక్తులతో నిత్యపూజలందుకుంటున్న ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయాన్ని నాలుగు రాష్ట్రాల ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి శనివారం దర్శించుకున్నారు. ఆలయా నికి చేరుకున్న దేవేందర్‌రెడ్డిని ఆలయ మర్యాదలతో ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా దేవేందర్‌రెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు దేవేందర్‌రెడ్డిని ఆశీర్వచ నాలు చేసి తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ ఇఒ సార శ్రీనివాస్‌వాస్ దేవేం దర్‌రెడ్డిని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలోఆలయ పాలక మండలి చైర్మన్ సాతెల్లి బాలాగౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు సాయిరెడ్డి, స్థానిక సర్పంచ్ సంజీవరెడ్డి, కషన్ తదితరులు పాల్గొన్నారు.

శ్మశానవాటికల స్థలాలను వదలని అధికార పార్టీ నాయకులు

కాంగ్రెస్ యూత్ నాయకులు నరేందర్‌గౌడ్

పటాన్‌చెరువు, జూన్ 24, ప్రభాతవార్త: జిన్నారం గ్రామ ప్రజల అవసరాల కోసం స్థలాలు కేటాయించకపోగా ఆ ప్రజల పూర్వీకుల సమాధులు చెరిపేయాలని చేస్తున్న అధికార పార్టీ నాయకులకు రాబోయే రోజుల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని కాం గ్రెస్ యూత్ నాయకులు నరేందర్‌గౌడ్ అన్నారు. శనివారం ఆయన స్థానిక విలేకరు లతో మాట్లాడుతూ జిన్నారం గ్రామంలోని సర్వే నెంబర్ ఒకటిలో ప్రభుత్వ భూమి లో అనేక సంవత్సరాల నుండి ఉన్న స్మశాన వాటికలు సమాధులను కూడా అక్ర మంగా కూల్చివేతకు సిద్ధమవుతున్నారని ఆరోపించారు. సర్వే నెంబర్ ఒకటిలో ప్రభుత్వ స్థలాల్లో ఏళ్ల తరబడి తాత ముత్తాతల సమాధులు ఉన్నటువంటి స్థలాలను ప్రభుత్వం ఎలాంటి సమాచారం లేకుండా కూల్చివేయడానికి సిద్ధమవుతుందని, ప్రజలకు కనీసం స్మశాన వాటికను కూడా వదలకుండా అక్రమంగా కూల్చివేయడానికి సిద్ధమవడం బాధాకరమన్నారు. ప్రజల మేలు కోసం చేయాల్సిన ప్రభుత్వం ఆఖరికీ వాళ్ల సమాధులు కూడా వదలకుండా నేలమట్టం చేయడానికి సిద్ధమవుతున్న అధికా రులు చూసిచూడనట్లు వదిలేస్తున్నా అధికార పక్ష నాయకులు వందల ఎకరాలు ప్రభుత్వ భూమి స్వాధీనం చేసుకోగా పేదల సమాధులు కూడా వదలకుండా తీసుకో వడం శోచనీయమన్నారు. వెంటనే సమాధులు స్మశాన వాటికలను వదిలేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారని లేనిపక్షంలో తీవ్ర ఆందోళన చేపడతామని గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హెచ్చరిస్తున్నారన్నారు.

టిబి నిక్షయ్ దివస్ కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్

టిబి పేషంట్‌లకు పౌష్టికాహార కిట్‌లు

ఝరాసంగం, జూన్ 24, ప్రభాతవార్త: మండల కేంద్రమైన ఝరాసం గంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం టిబి నిక్షయ్ దివస్ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇద్దరు టిబి పేషంట్లకు పౌష్టికాహారం కిట్‌లను వైద్యులు పంపిణి చేశారు. కిట్‌ల ను వినియోగించే తీరుపై ఆసుపత్రి డాక్టర్ రమ్య, డాక్టర్ ఆరీఫ్‌లు వివరించారు. టిబి వ్యాధి నివారణకు రోగులు పాటించాల్సిన పద్ధతు లపై అవగాహన కల్పించారు. తమ ఇంటి పరసరాలను ప్రతి ఒక్కరు పరిశుభ్రంగా ఉంచుకునేలా చూసుకోవాలని, ఫలితంగా తమ ఆరోగ్యా లు తమ అదుపులో ఉంటాయని వివరించారు. కార్యక్రమంలో పిహె చ్‌సి బాధ్యులు వసంత్‌రావు, టిబి సూపర్‌వైజర్ శఖీర్ అలీ, మర్తమ్మ, ఎంఎల్‌హెచ్‌పి మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

క్రమ శిక్షణతో బంగారు భవిత సాధ్యం

-సీనియర్ సివిల్ జడ్జి సూరి క్రిష్ణ

మాట్లాడుతున్న సీనియర్ నాయమూర్తి సూరి క్రిష్ణ

జహీరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త: జీవితంలో విద్యార్థి దశ కీలమై నదని, క్రమ శిక్షణతో విద్యను ఆర్జిస్తే తమ జీవితం బంగారు భవితగా మారడం తథ్యమని సీనియర్ సివిల్ జడ్జి సూరి క్రిష్ణ సూచించారు. పట్టణంలోని మహీంద్రా అకాడమి పాఠశాలలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన న్యాయమూర్తి విద్యార్థలను ఉద్దేశించి ప్రసంగించార. చెడుకు దూరంగా ఉండాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు. ఫోక్సో, సమాచార హక్కు, మోటారు వాహనాల, బాలకార్మిక నిర్మూ లన, బాల్య వివాహాల నిరోధక. జువైనైల్ జస్టీస్ చట్టాలపై ఉచిత న్యా య సేవా సమాయంపై విద్యార్థులకు న్యా